Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

PRAJA TELEVISION
The People's Favour

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో.. ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు. నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 198 | హైదరాబాద్ | గురువారం 11 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం!

### సోనియాగాంధీ ప్రతిపాదన..

### సమయం కోరిన మమత.. పార్టీలో కీలక పోస్టుల ఆఫర్

న్యూఢిల్లీ, జూన్ 10: పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు తెలిసింది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్ వైఫల్యాలకు హిందువులపై నిందలు

### ఆ పార్టీ దశాబ్దాల పాలనలో దేశం అధోగతి పాలైంది

- తక్కువ వృద్ధి రేటును 'హిందూ వృద్ధి రేటు'గా అభివర్ణించారు
- వాస్తవానికి అది 'కాంగ్రెస్ వృద్ధిరేటు'
- కాంగ్రెస్ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించడం అతిపెద్ద విజయాలలో ఒకటి
- ఎన్డీయే పక్షాల సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశం అధోగతి పాలైందని ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. విధానపరమైన, పాలనాపరమైన వైఫల్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వాలు దేశాన్ని నిస్సహాయతలోకి నెట్టేశాయని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో భారతదేశం తక్కువ వృద్ధి రేటు నమోదు చేసిన కాలాన్ని 'హిం దూ వృద్ధి రేటు'గా తప్పుగా అభివర్ణించారని ఆక్షేపించారు. వాస్తవానికి దానిని 'కాంగ్రెస్ వృద్ధి

- మిగతా 2వ పేజీలో

### మోదీ పాలన ప్రశంసనీయం

సుదీర్ఘకాలం పాలించారంటూ మోదీ సేవలను కొనియాడుతూ తీర్మానం ఆమోదించిన మంత్రివర్గం

2లో



## పశ్చిమాసియాలో భీకర యుద్ధం

### అమెరికా, ఇరాన్ పరస్పర దాడులు ఉధృతం

### ఇజ్రాయెల్ దాడుల్లో లెబనాన్‌లో ఆరుగురు మృతి

వాషింగ్టన్/టెహ్రాన్/బీరుట్, జూన్ 10: అమెరికా, ఇజ్రాయెల్‌ఇరాన్ మధ్య మరోసారి వైమానిక, డ్రోన్ల దాడులతో పశ్చిమా సియా దద్దరిల్లింది. హోర్ముజ్ సమీపంలో అపాచీ హెలికాప్టర్ కూల్చివేసిన ఇరాన్‌పై అమెరికా ప్రతీకార దాడులు చేసింది. టెహ్రా న్ కూడా గట్టిగా ప్రతిస్పందిస్తోంది. గల్ఫ్ ప్రాంతాల్లో అమెరికా స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లు, క్షిపణులతో విరుచుకపడుతోంది. బహ్రెయిన్ లోని అమెరికా నావికా ఫ్లీట్‌తో పాటు, జోర్డాన్ లోని ఆ దేశానికి చెందిన అల్ అజ్రాక్ వైమా నిక స్థావరం లక్ష్యంగా దాడులు చేసినట్లు తెలిపింది. తమ భూభాగంపై దాడులు ఇలానే కొనసాగితే.. తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని ఇరాన్ హెచ్చరించింది. దీనికి ముందు దక్షిణ ఇరాన్ లోని జాస్క్, సిరిక్, ఖేష్ సహా పలు ప్రాంతాలు లక్ష్యంగా అమెరికా దళాలు దాడు లు చేశాయి. ట్రంప్ ఆదేశాల

- మిగతా 2వ పేజీలో



## వాణిజ్యనౌకపై అమెరికా దాడి

### ముగ్గురు భారతీయులు గల్లంతు..

### అమెరికా ఉన్నతాధికారికి సమన్లు

న్యూఢిల్లీ: ఒమన్‌లోని సోహర్ నగరానికి సమీప హార్మూజ్ జలసంధి సముద్రజలాల్లో వాణిజ్య నౌక 'ఎంటీ సెటెబెల్లో'పై బుధవారం అమెరికా సైన్యం దాడికి దిగింది. ఆ సమయంలో నౌకలో మొత్తం 24 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. దాడి ఘటనలో ముగ్గురి జాడ గల్లంతైంది. అంతే సంఖ్యలో భారతీయులున్న మరో చమురు రవాణా నౌక 'ఎంటీ మ్యారీవెక్స్'పై అమెరికా రెండ్రోజుల క్రితం దాడి చేయడంపై భారత్ ఇప్పటికే ఆగ్రహంగా ఉన్న వేళ 'ఎంటీ సెటెబెల్లో' నౌకపై దాడి జరగడం గమనార్హం. దాడి ఘటనపై భారత్ బుధవారం ఘాటుగా స్పందించింది. ఢిల్లీలో అమెరికా రాయబార కార్యాలయంలోని ఉన్నతాధికారి, చార్జ్‌డి అఫైర్స్ జేసన్ మీక్స్‌ను పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. ఈ మేరకు భారత్ అధికారిక ప్రకటన వెలువర్చింది. భారతీయ సిబ్బంది ఉన్న వాణిజ్య

- మిగతా 2వ పేజీలో

## ఇదే 'ఫ్యూచర్'

### గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లతో విరాజిల్లబోతోంది

### టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది

### ఎఫ్‌సీడీఏ కార్యాలయ భవనం ప్రారంకోత్సవ సభలో సీఎం రేవంత్‌రెడ్డి



**రంగారెడ్డి జిల్లా, జూన్ 10 (ప్రజాతీర్పు):** 'భారత్ ఫ్యూచర్ సిటీ ప్రపంచానికి ఓ దిక్సూచిగా మారబోతోంది. గ్రీన్‌ఫార్మా, స్పోర్ట్స్, హెల్త్, ఎడ్యుకేషనల్, డేటా సెంటర్లు, ఏఐ, ఫార్చ్యూన్-- 500 కంపెనీలతో విరాజిల్లబోతోంది. టోక్యో, సింగపూర్, న్యూయార్క్ వంటి గొప్ప నగరాలతో పోటీ పడబోతోంది. 2047 నాటికి త్రీ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి వేదికగా నిలవబోతోంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ప్రపంచ ప్రఖ్యాత నగరాలతో పోటీ పడేలా ఎనిమిదేళ్లలో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేసుకోవాలని, ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. బుధవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట వేదికగా నిర్మించిన ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయ భవనాన్ని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఎఫ్‌సీడీఏ విజన్ ఇన్ యాక్షన్ ప్లాన్ పోర్టల్, లోగోను ఆవిష్కరించారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. '150 రోజుల్లో ఎఫ్‌సీడీఏ భవనాన్ని పూర్తి చేసుకున్నాం. ఇది మా పనితనం. మా అధికారుల వేగవంతమైన ప్రణాళిక. ఇదే ఉత్సాహంతో

- మిగతా 2వ పేజీలో



## నక్సలైట్ కావాలనుకున్నా

### నాడు నాకున్న ఆలోచన అది..

### చిరంజీవి నిర్మాణాత్మక మార్గం వైపు మళ్లించారు

### కాంగ్రెస్ వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు

### సీఎం రేవంత్‌రెడ్డి ప్రాంతీయ భేదాలు సృష్టిస్తున్నారు

### సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదు

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్

**హైదరాబాద్, జూన్ 10 (ప్రజాతీర్పు):** 'ఒకానొక దశలో తుపాకీ పట్టి నక్సలైట్‌గా మారిపోవాలని అనుకున్న. అదే సమయం లో నా అన్న చిరంజీవి గమనించి సమాజానికి ఉపయోగపడే ఓ నిర్మాణాత్మకమైన మార్గం వైపు మళ్లించారు' అని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ వెల్లడించారు. బుధవారం ఆయన ఢిల్లీలో జాతీయ మీడియాతో మాట్లాడారు. తన టీనేజ్ రోజులను గుర్తు చేసుకుంటూ ఓ సంచలన విషయం బయటపెట్టారు. తన చిన్నతనంలో సమాజంలో ఉన్న అసమానతలను చూసి చలించిపోయానని, కొంతకాలంగా కొందరు నన్ను టార్గెట్ చేస్తుండటం చూస్తుంటే నాటి రోజులు గుర్తుకొస్తున్నాయని.. పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఉత్తర, దక్షిణాది అనే భావన తీసుకురావడంపై పవన్‌కళ్యాణ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడవద్దని, ఈ భావన పెరిగితే దేశానికే ప్రమాదకరమన్నారు. సమస్యలుంటే ఎక్కడైనా మాట్లాడవచ్చున్నారు. ప్రధాని నరేంద్రమోదీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ గుజరాతీయులని..

- మిగతా 2వ పేజీలో



## అఫిడవిట్‌లో చెబితే సరిపోయేది!

### కోర్టు జారీ చేసిన నోటీసులకు మీనాక్షి నటరాజన్ వివరణ కూడా ఇచ్చారు

### నిజానికి ప్రైవేటు ఫిర్యాదులన్నీ కేసులు కావు!

### కోర్టు పరిగణనలోకి తీసుకోకుంటే అఫిడవిట్‌లో చెప్పాల్సిన పనిలేదు

### మీనాక్షి నామినేషన్ తిరస్కరణ వ్యవహారంపై నిపుణుల అభిప్రాయాలు!

2లో

## ఏడాదిలో మేడిగడ్డ మరమ్మతులు పూర్తి

### పనులు కావాలనే బీఆర్ఎస్ నిర్లక్ష్యం చేసింది

### తప్పుడు నిర్ణయాలతో కాలయాపన

### నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

### మేడిగడ్డ పునరుద్ధరణ పరీక్షల పనుల పరిశీలన

**మేడిగడ్డ (మహబూబాబాద్), జూన్ 10 (ప్రజాతీర్పు)** మేడిగడ్డ ప్రాజెక్టు మరమ్మతు పనులను 2027 జూలై నాటికి పూర్తిచేసి సాగునీరు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని నీటి పారుదల శాఖ

- మిగతా 2వ పేజీలో



# వాణిజ్యనౌకపై అమెరికా దాడి

(మొదటి పేజీ తరువాయి)

నౌకలపై అమెరికా దాడి చేయడాన్ని మోదీ సర్కార్ తప్పుబట్టింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ఇకనైనా ఆపాలని డిమాండ్ చేసింది. అంతర్జాతీయ జలమార్గాలల్లో స్వేచ్ఛాయుత, నిరాటంకమైన నౌకాయానాన్ని వీలైనంత త్వరగా పునరుద్ధరించాలని పేర్కొంది. సెటెబెల్లో నౌకలోని 24 మంది భారతీయ సిబ్బందిలో ఇప్పటివరకు 21 మందిని రక్షించినట్లు భారత విదేశాంగ శాఖ వెల్లడించింది. గల్లంతైన ముగ్గురి కోసం గాలింపు కొనసాగుతోందని వార్తలొచ్చాయి.

# పశ్చిమాసియాలో భీకర యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మేరకు ఇరాన్‌పై ఆత్మరక్షణ దాడు లు ప్రారంభించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడులను ట్రంప్ సమర్థించుకున్నారు. ఓమీడియాతో మాట్లాడుతూ.. ఇరాన్‌కు గట్టి సందేశం ఇచ్చేందుకే ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అయితే మరోపక్క బుషెహర్ ప్రావి న్స్‌పై అమెరికా డ్రోన్‌ను కూల్చివేసినట్లు ఐఆర్‌జీసీ ప్రకటించింది. దీనికి సంబంధించిన ఓ వీడియోను కూడా విడుదల చేసింది. అయితే, ఈ ప్రకటనను అమెరికా ఇంకా ధ్రువీకరించలేదు. దా డుల నేపథ్యంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ అమెరికాకు గట్టి హెచ్చరికలు చేశారు. అమెరికా తమ సహనాన్ని పరీక్షిస్తోందని, దాడు లు, బెదిరింపులకు తమ సాయుధ దళాలు కచ్చితంగా స్పందిస్తాయని పేర్కొన్నారు. దక్షిణ లెబనాన్‌లోని కఫర్షుబాలో బుధవా రం ఒక మున్సిపల్ కౌన్సిలర్‌ను, ఒక కార్మికుడిని ఇజ్రాయెల్ సైనిక సిబ్బంది అదుపు లోకి తీసుకున్నారు. మరోపక్క ఇరాన్ దాడులను బహ్రెయిన్ ఖండించింది. తమ వైమానిక రక్షణ వ్యవస్థలు ఇరాన్ పలు క్షిపణి, డ్రోన్ దాడులను తిప్పికొట్టాయని పేర్కొంది. దక్షిణ లెబనాన్‌లోని టైర్ జిల్లాలోని తైర్ డెబ్బాపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దా డుల్లో ఆరుగురు మరణించారు. మరోపక్క దౌత్య ప్రయత్నాలను అమెరికా దెబ్బతీస్తోందని ఇరాన్ ఆరో పించింది.

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మళ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌ను పూర్తిగా ఓడించామని, సైనిక పరంగా ఆ దేశాన్ని సర్వనాశనం చేశామని బుధవారం పేర్కొన్నారు. ఒప్పందం కుదుర్చుకోవడానికి సమయం మించిపోతున్నా.. ఇరాన్ నేతలు ఇంకా జాప్యం చేస్తున్నారని ఆగ్రహించారు. దీంతో ఆ దేశానికి భారీ మూల్యం తప్పదని హెచ్చరించారు. ఇరాన్ నేతలవి మాటలు తప్ప చేతలు ఏమీ ఉండవని ట్రంప్ ఎద్దేవా చేశారు. ఒప్పందం విషయంలో ఆలస్యం చేస్తున్నందుకు టెహ్రాన్‌లోని విద్యుత్ కేంద్రా లు, వంతెనలపై తమ సైన్యం నూతన దాడు లు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆలస్యం చేస్తే ఆ దేశం మరిన్ని క్లిష్టపరిస్థితులు ఎదుర్కోవడం తప్పదని వెల్లడించారు.

# కాంగ్రెస్‌లో టీఎంసీ విలీనం!

(మొదటి పేజీ తరువాయి)

బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు. టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ మంగళవారం ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. తృణమూల్‌పై బీజేపీ ఒత్తిడి పెరుగుతుండడం పట్ల సోనియా ఆందోళన వ్యక్తం చేశారని, కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి.

### అక్రమార్కుల విలీనమా?

టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. ఇదిలావుంటే, ప్రస్తుత పరిణామాలపై చర్చించేందుకు.. గురువారం బెంగాల్ నేతలతో కాంగ్రెస్ అగ్రనేతలు భేటీ కానున్నారు. ఈ వ్యవహారంపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి సుకాంత్ మజుందార్ స్పందిస్తూ.. "నాలుగు గోడల మధ్య వారు ఏం చర్చించారో తెలియదు. కాబట్టి, ఈ వ్యవహారంపై నేనేమీ వ్యాఖ్యానించను. కానీ, మమత తిరిగి వస్తానంటే కాంగ్రెస్ కార్యకర్తలు అంగీకరిస్తారా.. అనేది చూడాలి." అని అన్నారు. టీఎంసీని విలీనం చేయాలన్న సోనియా ప్రతిపాదనకు మమతా బెనర్జీ అంగీకరిస్తే.. దాదాపు 28 ఏళ్ల తర్వాత ఆమె తన సొంత గూటికి చేరినట్టు అవుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగట?గ్రతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడం కుదరదని తిరుగుబాటు ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ వ్యాఖ్యానించారు. తనకు 64 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని తెలిపారు. పార్టీ అధిష్ఠానం తీరు నచ్చనివారే..తన వెంట వచ్చారని, ఇప్పుడు పార్టీతో కలిసి కాంగ్రెస్‌లో విలీనం అయ్యేందుకు వారెవరూ సిద్ధంగా లేరని అన్నారు. తమను లెజిస్టేటివ్ పార్టీగా గుర్తించాలని కోరుతూ అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ ఇవ్వనున్నట్టు చెప్పారు. టీఎంసీ ఎంపీలది కూడా ఇదే మాట అని ఆయన పేర్కొన్నారు. ఇక, పార్టీ నుంచి సస్పెండ్ అయిన రిజు దత్తా విలీన ప్రతిపాదనపై మరింత తీవ్రంగా స్పందించారు. "తిరుగుబాటు ఎమ్మెల్యేలు 80కి 64 మంది ఉన్నారు. ఎంపీలు 20కి 15 మంది ఉన్నారు. ఇక, ఎవరు ఎవరిలో విలీనం అవుతారు?."అని ఆయన ప్రశ్నించారు.

# ఇదే 'ఫ్యూచర్'

(మొదటి పేజీ తరువాయి)

ముందుకు వెళ్లాలి. అభివృద్ధి పథం వైపు నడవాలి. స్థానికుల అభ్యర్థన మేరకు కొన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలిపాం. భవిష్యత్తులో ఈ నగరం మరింత రాణిస్తుంది. అడ్డుపడ్డోళ్లను అడ్డంగా తొక్కుకుంటూ ముందుకు వెళ్తాం. ఫ్యూచర్ సిటీ కాలుష్య రహితనగరంగా రాణిస్తుంది నగరంలోని వీధులను తరచూ ముంచెత్తుతున్న వరదలకు, ట్రాఫిక్ అంతరాయానికి నాటి పాలకుల పాపమే కారణం. నగరంలో పెద్ద వర్షం పడలేదు. చిన్నపాటి వర్షానికే వరద ఏరులై పారింది. ట్రాఫిక్ స్తంభించింది. రెండు కిలోమీటర్ల ప్రయాణానికి రెండు గంటలు పట్టింది. పదేళ్లలో అభివృద్ధి చేశాం. వంద కోట్లకు ఎకరం అమ్మామని చెప్పడం కాదు. నిన్నటి ట్రాఫిక్ సమస్యకు కారణం ఎవరో చెప్పాలి. గత ప్రభుత్వంలోని దుర్మార్గులు చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూములను కబ్జా చేశారు. చెరువులను చెరబట్టి, అక్రమ నిర్మాణాలు చేపట్టడం వల్లే చెరువులు, కుంటలలోల్ ఉండాల్సిన వరద నీరు రోడ్లపైకి వస్తోంది. గంటలకొద్దీ ట్రాఫిక్ జామ్‌కు కారణమవుతోంది. దీనికి శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతోనే ఆక్రమణలు తొలగించి, చెరువులు, కుంటలను పునరుద్ధరిస్తున్నాం. వాటి చుట్టూ పార్కులు, మార్కెట్లు తీసుకొచ్చి లేక్ ఎకానామీ సృష్టించబోతున్నాం. చెరువులు, కుంటలు, నాలాలు, పార్కులు, ప్రభుత్వ భూముల కబ్జాలపై మరింత కఠినంగా వ్యవహరించబోతున్నాం. కబ్జాలకు పాల్పడిన వాళ్లను వదలం.

# హిందువులపై నిందలు

(మొదటి పేజీ తరువాయి)

రేటు'గా అని పిలవాలని అన్నారు. దేశంలో అభివృద్ధి నెమ్మదిగా జరుగుతుందని, ఇక్కడ వేగవంతమైన ప్రగతి సాధ్యం కాదని ప్రజలు భావించేలా చేశారని మండిపడ్డారు. విధానపరమైన వైఫల్యాల నిందలను హిందువులపై అన్యాయంగా మోపారని, కాంగ్రెస్‌ను కాపాడే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆ పార్టీ రూ.వేల కోట్ల కుంభకోణాలకు పాల్పడిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వ్యవస్థలూ కుప్పకూలాయని చిప్పులు చెరిగారు. కాంగ్రెస్ వారసత్వ పాలన నుంచి దేశానికి విముక్తి కల్పించడం ఎన్డీయే ప్రభుత్వ అతిపెద్ద విజయాలలో ఒకటి అని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ఇనుప సంకెళ్ల నుంచి దేశాన్ని రక్షించామని వ్యాఖ్యానించారు. బుధవారం

ఢిల్లీలో ఎన్డీయే పక్షాల సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు. రాజకీయ స్థిరత్వం, స్పష్టమైన సంకల్పంతో భారీ స్థాయిలో అభివృద్ధిని సాధించవచ్చని ఎన్డీయే ప్రభుత్వం నిరూపించిందని అన్నారు. 2014లో తమ ప్రభుత్వం వచి?చనప్పుడు సామాన్య పౌరుడికి ఒక కొత్త ఆశ చిగురించిందని చెప్పానని గుర్తుచేశారు. కాంగ్రెస్ ద్రోహం తర్వాత దేశ ప్రజలు తమపై సంపూర్ణ విశ్వాసం వ్యక్తంచేశారని తెలిపారు. 12 ఏళ్లలో తమ కూటమి ఆ విశ్వాసాన్ని మరింత బలపరిచిందని వ్యాఖ్యానించారు. మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే..

### ప్రజలే నాకు దేవుళ్లు

"అవినీతికి తావులేని పాలన అందిస్తున్నాం. ప్రధానమంత్రిగా సుదీర్ఘకాలం ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నా. ఇది నిజంగా నా దృష్టిలో అద్భుతమైన క్షణం. ప్రజలే నాకు దేవుళ్లు. అధికారాన్ని సేవగానే ఎల్లప్పుడూ భావించాం. 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నాం. గతంలో దశాబ్దాలపాటు జరిగే అభివృద్ధి మేము అధికారంలోకి వచ్చాక కేవలం నెలల వ్యవధిలోనే జరుగుతోంది. స్థిరమైన పాలనతో అభివృద్ధి వేగం పుంజుకుంది. 2014కి ముందు దేశంలో అస్థిరత ఉండేది. 2014 తర్వాత దేశ రూపురేఖల్లో అనేక మార్పులు తీసుకొచ్చాం. మా పథకాలు, కార్యక్రమాలను ప్రజలు ఆదరించడం సంతోషంగా ఉంది. వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రజలందరూ భాగస్వాములే. మా పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి చెందారు. ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య 25 కోట్ల నుంచి 100 కోట్లకు చేరింది. ప్రభుత్వ విధానాలు సరైన దిశలో సాగుతున్నాయనడానికి చెప్పడానికి ఇదొక తార్కాణం. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది" అని అన్నారు.

### ఉగ్ర దాడులపై దేశం మౌనంగా ఉండదు

సామాన్యులపై భారం తగ్గించాలన్నదే మా సంకల్పం. పన్ను మినహాయింపులు, పాలనాపరమైన సంస్కరణలతో సహా మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కల్పించాం. ఏడాదికి రూ.12 లక్షల వరకు ఆదాయంపై పన్ను మినహాయింపు ఇచ్చాం. నేడు దేశం సరళమైన పన్ను విధానంతో ప్రయోజనం పొందుతోంది. దేశమే ప్రథమం(నేషన్ ఫస్ట్) అనే నినాదంతో పనిచేస్తున్నాం. దేశంలో మావోయిస్టుల సమస్యను అంతం చేశాం. ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి భద్రతలు, స్థిరత్వాన్ని నెలకొల్పాం. ఇలాంటి నిర్ణయాలను తీసుకొనే సాహసాన్ని గత ప్రభుత్వాలు చేయలేకపోయాయి. ఉగ్రవాదులకు గట్టిగా బుద్ధి చెప్తున్నాం. సర్జికల్ దాడులు, ఆపరేషన్ సిందూర్ వంటి చర్యలతో మన సంకల్పాన్ని, బలాన్ని ప్రదర్శించాం" అని అన్నారు.

### విదేశాలపై ఆధార పడొద్దు

నా దృష్టిలో పార్టీ కంటే దేశ ప్రజలే ముఖ్యం. దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవం వచ్చింది. నేడు ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. '2047 నాటికి వికసిత్ భారత్' మన లక్ష్యం. అందుకోసం మరింత వేగంగా, క్రియాశీలకంగా పని చేయాలి. 'మేడ్ ఇన్ ఇండియా' సంకల్పం సాకారమవుతుండడం ఆనందంగా ఉంది. మన అవసరాల కోసం విదేశాలపై ఆధారపడడాన్ని తగ్గించుకోవాల్సిందే. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో నౌకలు తయారు చేస్తున్నాం. సెమీకండక్టర్లు, అరుదైన ఖనిజాలు, కృత్రిమ మేధ(ఏఐ), క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాల్లో భారతదేశం స్వావలంబన సాధిస్తోంది. అదే సమయంలో జాతీయ భద్రత, ఆర్థిక సంస్కరణలపై కూడా నిర్ణయాత్మకంగా వ్యవహరిస్తోంది. మన ఆర్థిక, వ్యూహాత్మక భద్రతతో ముడిపడి ఉన్న అంశాల్లో విదేశాలపై ఆధారపడకూడదు. 2014లో ఉదయించిన ఆశాకిరణం నేడు నూతన ఆత్మవిశ్వాసపు కాంతిరేఖగా మారింది" అని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. తనను సత్కరించినందుకు ఎన్డీయే మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం వ్యక్తిగతంగా తనది మాత్రమే కాదని, మొత్తం కూటమికి, బీజేపీ కార్యకర్తలందరికీ చెందుతుందని వివరించారు. ఇది తన వ్యక్తిగత విజయంగా కాకుండా.. తమ సమిష్టి కృషికి నిదర్శనంగా భావిస్తున్నానని చెప్పారు. ఈ సుదీర్ఘ పదవీకాలాన్ని ఒక గొప్ప గౌరవంగా అభివర్ణించారు. దేశ సేవ ఎల్లప్పుడూ ఒక ఆధ్యాత్మిక సాధన వంటిదని అన్నారు.

# మోదీ పాలన ప్రశంసనీయం

## సుదీర్ఘకాలం పాలించారంటూ మోదీ సేవలను కొనియాడుతూ తీర్మానం ఆమోదించిన మంత్రివర్గం

న్యూఢిల్లీ: స్వతంత్ర భారతదేశంలో ఎన్నికల ద్వారా ఎన్నికై సుదీర్ఘకాలం నిరాటంకంగా ప్రధానమంత్రిగా పనిచేసిన నాయకుడిగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఉన్న రికార్డును ప్రధాని మోదీ బుధవారం అధిగమించారు. బుధవారం నాటికి ప్రధానిగా మోదీ 4,399 రోజుల పాలన పూర్తి చేసుకున్నారు. సరికొత్త మైలురాయికి చేరుకున్న మోదీకి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రపంచాధినేతలు, ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ప్రధాని మోదీ పాలన పుష్కరకాలాన్ని పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం ఢిల్లీలో కేంద్ర కేబినెట్ సమావేశమైంది. మోదీకి అభినందనలు తెలియజేస్తూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించారు. దేశ ప్రజలకు ప్రధానమంత్రి అందించిన సేవలను ప్రశంసిస్తూ మంత్రులందరూ కరతాళ ధ్వనులతో స్టాండింగ్ ఓవేషన్ ఇచ్చారు. సమ్మిళిత వృద్ధి, సామాజిక న్యాయం దిశగా మోదీ చేస్తున్న కృషిని ప్రశంసించారు. భారత ప్రజాస్వామ్య ప్రయాణంలో దీనిని ఒక చరిత్రాత్మక మైలురాయిగా మంత్రివర్గం అభివర్ణించింది. మోదీని కొనియాడుతూ రాష్ట్రపతి ముర్ము మోదీకి లేఖ రాశారు. ప్రధానిగా మోదీ సుదీర్ఘకాలం కొనసాగడం ప్రజల ఆదరాభిమానాలకు నిదర్శమని, దేశ చరిత్రలో ఇది కనీవినీ ఎరుగని ఘట్టమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కొనియాడారు. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, బిహార్ సీఎం సమ్రాట్ చౌదరీ, గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, ఒడిశా సీఎం మోహన్‌చరణ్ మాఝీ, హరియాణా సీఎం నాయబ్ సైనీ తదితరులు మోదీకి అభినందనలు తెలియజేశారు. ప్రధానమంత్రి కార్యాలయం సైతం మోదీకి శుభాకాంక్షలు తెలిపింది. ఇటలీ మహిళా ప్రధాని జార్జియా మెలోని, మాల్దీవుల అధ్యక్షుడు మోహమ్మద్ మెయిజ్జు, దక్షిణ కొరియా అధ్యక్షుడు లీ జే మ్యుంగ్, మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీమ్, భూటాన్ ప్రధాని త్సారింగ్ టోబ్గే, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# అఫిడవిట్‌లో చెబితే సరిపోయేది!

హైదరాబాద్, జూన్ 10: మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలు చేసే ప్రైవేటు ఫిర్యాదులన్నింటినీ కేసులుగా పరిగణించాల్సిన అవసరం లేదని.. సదరు పిటిషన్‌ను కోర్టు పరిగణనలోకి (కాగ్నిజెన్స్) తీసుకున్నప్పుడు మాత్రమే దానికి విలువ ఉంటుందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. కోర్టులో తనపై పెండింగ్‌లో ఉన్న ఓ ప్రైవేటు ఫిర్యాదు వివరాలు వెల్లడించలేదంటూ.. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురికావడంపై స్పందించారు. ప్రైవేటు ఫిర్యాదును కోర్టు కాగ్నిజెన్స్‌లోకి తీసుకోనప్పుడు ఆ వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించాల్సిన అవసరం లేదని.. అయితే మీనాక్షికి ఈ పిటిషన్ వివరాలు ముందే తెలిసి ఉన్నందున అఫిడవిట్‌లో పేర్కొంటే సరిపోయేదని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులు తెలిపిన వివరాల మేరకు.. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎ?సఎ?స) అమల్లోకి రాకముందు సీఆర్పీసీ సెక్షన్ 200 కింద ప్రైవేటు ఫిర్యాదులు దాఖలు చేసేవారు. బీఎన్ఎ?సఎ?సలో ఈ సెక్షన్ 223గా మారింది. ఇందులో గత చట్టంలో లేని కీలక మార్పు తీసుకువచ్చారు. దానిప్రకారం ప్రైవేటు ఫిర్యాదు దాఖలైనప్పుడు.. ప్రతివాదులకు నోటీసు ఇవ్వకుండా, వారి వాదన వినకుండా ప్రైవేటు ఫిర్యాదును కోర్టు పరిగణన (కాగ్నిజెన్స్)లోకి తీసుకోవడానికి అవకాశం ఉండదు. అందుకే మేజిస్ట్రేట్ ప్రతివాదులకు ముందస్తు నోటీసు ఇస్తారు. దీనిని సమన్లుగా భావించరాదు. మీనాక్షి నటరాజన్‌కు సైతం ప్రైవేటు ఫిర్యాదులో 'మీ వాదన వినిపించండి' అని ముందస్తు నోటీసు జారీ అయింది. ఆమె కోర్టుకు వివరణ కూడా సమర్పించారు. అంతేకాదు ప్రైవేటు ఫిర్యాదును కోర్టు పరిగణనలోకి తీసుకోలేదని, అది ఇంకా నమోదు (ఎస్ఆర్) దశలోనే ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

### అలా అయితే చెప్పాల్సిన అవసరం లేదు: మాజీ ఏజీ బీఎస్ ప్రసాద్

ప్రైవేటు ఫిర్యాదును కోర్టు కాగ్నిజెన్స్‌లోకి తీసుకోనప్పుడు అది కేసు కాదని.. దాని వివరాలను ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొనాల్సిన అవసరం లేదని మాజీ అడ్వొకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ తెలిపారు. అలాంటి ప్రైవేటు ఫిర్యాదుకు ఎలాంటి విలువ ఉండదని, అందులో ప్రతిపాదిత నిందితులుగా ఉన్నంత మాత్రాన ఎన్నికల్లో పోటీచేసే హక్కును కాదనరాదని స్పష్టం చేశారు. ఇక వ్యక్తిగత కక్షలతో ఎన్నో ప్రైవేటు ఫిర్యాదులు నమోదవుతూ ఉంటాయని, అందులో తప్పుడు ఫిర్యాదులూ ఉంటాయని.. వాటన్నింటినీ కేసులుగా పరిగణించలేమని రంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాది వి. రవికుమార్ పేర్కొన్నారు.

# ఏడాదిలో మేడిగడ్డ మరమ్మతులు పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మేడిగడ్డ ప్రాజెక్టు పునరుద్ధరణ కోసం నిర్వహిస్తున్న పరీక్షల పనులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 2014 కంటే ముందే ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టును రూ.38 వేల కోట్లతో చేపట్టినట్లు గుర్తు చేశారు. అందులో భాగంగానే దాదాపు రూ.11 వేల కోట్ల విలువైన పనులు పూర్తి కాగా దాదాపు 30 శాతం పని జరిగిందని వెల్లడించారు. 2014 తర్వాత ప్రత్యేక రాష్ట్రంలో ఏర్పడిన బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలనే ప్రాజెక్టు డిజైన్ మార్పుచేసి మేడిగడ్డ ప్రాజెక్ట్ రూపకల్పన చేశారని విమర్శించారు. 16.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులను కావాలనే గత ప్రభుత్వ నిర్లక్ష్యం చేసిందని, తప్పుడు నిర్ణయాలతో ప్రాజెక్టు పనులను కాలయాపన చేశారని ఆరోపించారు. దాదాపు రూ.1,45,000 కోట్లతో మేడిగడ్డ బ్యారేజీ పనులు చేపట్టారని, బ్యారేజీ లోపభూయిష్టమైన నిర్మాణం వల్ల కుంగిందని పేర్కొన్నారు. ప్రాజెక్టు కుంగడానికి గల కారణాలను లోతుగా విశ్లేషణ చేసేందుకు సీడబ్ల్యూసీ, ఎన్డీఎస్ఏ వంటి ప్రతిష్టాత్మకమైన అనుభవం కలిగిన సంస్థలచే పరీక్షలు చేయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సాంకేతికంగా అత్యంత పకడ్బందీ పరీక్షలు నిర్వహించి ప్రాజెక్టు వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ మరమ్మతులు పనులు చేపట్టినట్లు చెప్పారు. పునరుద్ధరణ పనులు చేయడానికి డిసైడ్ అండ్ డిజైన్ కన్సల్టెంట్‌గా ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఆర్ఫీన్ అనే కంపెనీని సంప్రదించి ఐఐటీ బాంబే నిపుణులతో సంయుక్తంగా రీ డిజైన్ చేపట్టేందుకు పనులు చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఎస్ఏ పరీక్షలు నిర్వహిస్తూ ఉపయోగవంతంగా ముందుకెళుతున్నట్లు పేర్కొన్నారు. ఈ నెలాఖరు వరకు గానీ, జూలై మొదటి వారం వరకు అన్ని పరీక్షలు పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పరీక్షలు నివేదిక ఆధారంగా బ్యారేజ్ పునరుద్ధరణ డిజైన్ చేయాలని సంకల్పించినట్లు తెలిపారు.

# నక్సలైట్ కావాలనుకున్నా

(మొదటి పేజీ తరువాయి)



మోదీ మాతృభాష హిందీ కాదని, ఆయన ఈ దేశాన్ని ఏకం చేశారని గుర్తు చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తులు ప్రాంతాల పేరుతో వ్యాఖ్యలు చేస్తే ఖండించాల్సిందేనని తేల్చి చెప్పారు. మరోసారి దేశాన్ని విడదీసేలా ఉత్తర-, దక్షిణ కోణంలో మాట్లాడొద్దని రేవంత్‌రెడ్డికి హితవు పలికారు. ప్రస్తుతం తన దృష్టంతా ఆంధ్రప్రదేశ్‌పైనే ఉందన్నారు. తెలంగాణలో తనకు బలమైన కేడర్ ఉందని, 2007కు ముందు నుంచే ఇక్కడి యువత తనతో ఉందని గుర్తు చేశారు. తెలంగాణలో పోటీ చేయాలనే ఆసక్తి లేదని, అయితే తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని పవన్ స్పష్టం చేశారు. తన సొంత దేశంలో, తన మాతృభూమిలో తాను ఎక్కడికైనా వెళ్తానని, ఎవరి పర్మిషన్ అవసరం లేదన్నారు. హైదరాబాద్ ఎవరి జాగీరు కాదని ఘాటుగా సమాధానమిచ్చారు.

### బీఆర్ఎస్ నేతలెప్పుడూ అలా అనలేదు

తెలంగాణకు రావద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించడమేనని, పదేళ్లలో బీఆర్ఎస్ నేతలు ఎన్నడూ అలా మాట్లాడలేదని పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే తెలంగాణలో ప్రాంతీయ విధ్వేషాలు మొదలయ్యాయన్నారు. ఓ జాతీయ పార్టీ ప్రాంతీయ విధ్వేషాలనులను రెచ్చగొట్టడం వింతగా అనిపించిందన్నారు. హైదరాబాద్‌లో అడుగుపెట్టనివ్వమని కొందరు అల్లరి మూకలను తనపైకి పంపుతున్నారని ఆరోపించారు. 13 నెలలుగా తనను పర్సనల్‌గా టార్గెట్ చేస్తున్నారని.. మీ అయ్య జాగీరా? అని అనొద్దా.. అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజు సభ ఏర్పాటు చేయాలనుకున్నామని, ప్రభుత్వం అనుమతించలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనను మళ్లీ హైదరాబాద్ రావొద్దని చెబితే.. అప్పుడు రాహుల్‌గాంధీకి ఓ మాట చెప్పాల్సి ఉంటుందన్నారు. రాహుల్‌గాంధీకి దక్షిణ భారతదేశంతో ఏం సంబంధం ఉంది, ఆయన ఇక్కడి వాడు కాదు కదా.. అని తాను కూడా ప్రశ్నించాల్సి వస్తుందన్నారు.

### మోదీ, నా మధ్య దేశాభివృద్ధిపైనే చర్చ

మోదీతో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని పవన్ మీడియా సమావేశంలో పంచుకున్నారు. 'ప్రధాని మోదీ నాతో ఎప్పుడూ ఇంగ్లిష్‌లోనే మాట్లాడుతారు. దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చిన అద్భుతమైన నాయకుడు ఆయన. మా మధ్య ప్రతి డిస్కషన్ కేవలం దేశం, దేశాభివృద్ధి గురించే జరుగుతుంది' అని తెలిపారు. సినీఇండస్ట్రీలో వస్తున్న దేశభక్తి, జాతీయవాద సినిమాలపై ఆయన స్పందించారు. 'ధురంధర్'తో పాటు కశ్మీర్ లోయలోని నిజ జీవిత పరిస్థితుల ఆధారంగా తెరకెక్కిన 'బారాముల్లా' సినిమాలు తనకు నచ్చాయని చెప్పారు. 1980 చివరలో కశ్మీర్ లోయలో ఉన్న తీవ్రవాద పరిస్థితులను, 1987 నుంచి 1989 మధ్య కాలంలో తాను శ్రీనగర్‌లో గడిపిన రోజులను పవన్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ సమయంలో అక్కడ వాతావరణం చాలా భయానకంగా, ఉద్రిక్తంగా ఉండేదని చెప్పారు. తాము శ్రీనగర్ రోడ్లపై తిరుగుతున్నప్పుడు స్థానికులు మమ్మల్ని చూసి ఎగతాళి చేసేవాళ్లని, మీరెందుకు ఇక్కడికి వచ్చారని తమపై సీరియస్ అయ్యేవాళ్లని అప్పటి అనుభవాలను పవన్‌కళ్యాణ్ వివరించారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మందమర్రి జిఎం కలిసిన చైర్ పర్సన్ దావ స్వాతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 10**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలో నెలకొన్న పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మందమరి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాధాకృష్ణ,ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి– రమేష్ బాబు, మరియు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు బెల్లంపల్లి పట్టణ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన రోడ్ల విస్తరణ కార్యక్రమంలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న సింగరేణికి సంబందించిన ప్రహరీ గోడ తొలగించేందుకు అనుమతి ఇచ్చి రోడ్ల విస్తరణకు, బెల్లంపల్లి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు..బెల్లంపల్లి పట్టణంలోని సింగరేణి కార్మికులు, కార్మిక, కార్మికేతర కుటుంబాలు, చిన్నారులు సాయంత్రం వేళ ఉల్లాసంగా గడిపేందుకు వీలుగా ఏఎంసి ఏరియాలో గల సింగరేణి పార్క్ ను అభివృద్ధి చేయాలని జీఎం,కి విన్నవించడం జరిగింది.. అదేవిధంగా పట్టణంలో గల సింగరేణి ఫంక్షన్ హాల్ ను అభివృద్ధి చేసి మరిన్ని సదుపాయాలు కల్పించడం ద్వారా అటు ప్రజలకు, ఇటు సింగరేణి సంస్థకు ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది.. పట్టణంలో ఎంతోమంది క్రీడాకారులను అందించిన తిలక్ స్టేడియంలో నిర్లక్ష్యానికి గురవుతున్న పార్కులో చిన్నారుల కోసం ఆట వస్తువులు ఏర్పాటు చేసి, స్టేడియంలో ఇండోర్ గేమ్స్ మరిన్ని ఆడేలా చొరవ చూపాలని, స్టేడియంను అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకురావాలని కోరడం జరిగింది..పట్టణంలో ప్రజల సౌకర్యార్థం పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించేందుకు వీలుగా సింగరేణికి సంబంధించిన స్థలం కేటాయించాలని కోరడం జరిగింది.. పట్టణంలో గత కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ ఇల్లు మంజూరై,నిర్మించుకునేందుకు సిద్ధమవుతుండగా, సింగరేణి అధికారులు సింగరేణి స్థలం అంటూ అడ్డుపడుతున్నారని, కాబట్టి నిరుపేదలు ఇల్లు కట్టుకునేలా సహకరించాలని జీఎం,కి విన్నవించడం జరిగింది..



## కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 9**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని,బెల్లంపల్లి బస్తీ 19వ వార్డ్ లో మున్సిపాలిటీ గ్రాంట్ నిధులు రూ.5లక్షల నిధులతో నిర్మిస్తున్న నూతన కల్వర్టు నిర్మాణ పనులను పర్యవేక్షించిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి–రమేష్ బాబు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ బస్తీ ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న రవాణా సమస్యలను దృష్టిలో పెట్టుకొని కల్వర్టు నిర్మాణ పనులను నాణ్యతతో, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, మున్సిపల్ సిబ్బంది, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు..




## స్క్రాప్ దుకాణాలను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూన్ 9**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు,గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని పలు స్క్రాప్ దుకాణాలను తనిఖీ చేసిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి.దావ స్వాతి–రమేష్ బాబు, ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. నిబంధనలను గాలికి వదిలేసి, కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా జనావాసాల్లో స్క్రాప్ దుకాణాలు ఏర్పాటు చేశారని ఆయా వార్డ్ ప్రజల ఫిర్యాదు మేరకు స్క్రాప్ దుకాణాలు తనిఖీ చేశామన్నారు. జనావాసాల్లో ఏర్పాటు చేసిన స్క్రాప్ దుకాణాల వద్ద అపరిశుభ్రత వాతావరణం నెలకొన్న నేపథ్యంలో వెంటనే స్క్రాప్ దుకాణాలను వేరే చోటికి తరలించాలని దుకాణ యజమానులకు సూచించారు. లేని పక్షంలో శాఖ పరమైన చర్యలు తప్పవని,హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గంటలూ దుకాణాలు ఓపెన్ హిమాచల్ ప్రభుత్వం నిర్ణయం



సిమ్లా: కాంగ్రెస్ పాలిత హిమాచల్ ప్రదేశ్‌లో దుకాణాలు, వాణిజ్య సంస్థలు ఇకపై రోజంతా నిర్వహించేందుకు అనుమతి ఇచ్చినట్టు ఆ రాష్ట్ర సీఎం సుఖ్విందర్ సింగ్ సుఖు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కార్మిక చట్టాల్లో సవరణలు చేసినట్టు ఆయన చెప్పారు. మంగళవారం కార్మిక, ఉపాధి శాఖపై సమీక్ష సమావేశం నిర్వహించిన తర్వాత ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఈ సవరణలు వ్యాపారాలకు మరింత వెసులుబాటును, వినియోగదారులు తమకు అనువైన సమయంలో కొనుగోళ్లకు అవకాశం కల్పిస్తుంది' అని సుఖు అన్నారు. ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు సహా అన్నీ సేవలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# ప్రజల భాగస్వామ్యం తోనే పట్టణం పరిశుభ్రత..

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 10.**



ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలి, లిమున్సిపల్ కార్మికులకు తడి పొడీ చెత్త వేరుగా ఇవ్వాలి ఆది మన అందరి బాధ్యత అని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. కాలానికి అనుగుణంగా మారాల్సిన అవసరం ప్రజలందరి పైనా ఉంది. వర్షాకాలం లో ప్రజలు సీజనల్ వ్యాధులు,అంటువ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి లియువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తల్లిదండ్రులు పర్యవేక్షణ అవసరం ఎంతైనా ఉంది, ఇంకుడు గుంతల నిర్మాణంతో భూగర్భ జలాలు పెరుగుతాయి. మహిళా సంఘాల బలోపేతం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది లిఅర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం అని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల పట్టణ పలు వార్డుల వార్డు సభ లో పాల్గొని అనంతరం ఆయా వార్డుల మహిళలకు మంజూరైన ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గ ,జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ కమిషనర్ సత్య ప్రణవ్,మాజీ మున్సిపల్ చైర్మన్ అడువల జ్యోతి లక్ష్మణ్ , కౌన్సిలర్ లు చెట్టే గంగాధర్ దయల చంద్రకళ శంకర్ కోరే జయ వానరసి మల్లవ్వ తిరుమలయ్య,తోట హరీష్, బడుగు పద్మ రాజేందర్, పంబాల సుజాత రాము, యండి ఆయుబ్ ఖాన్,ఖాజా కమలోద్దీన్, దుమల రాజ్ కుమార్, బొల్లరపు స్వప్న గిరిధర్, అల్లల సరిత రమేష్ రావు, ఆవారీ పవిత్ర శివ, మానస, ములస్తం లావణ్య,ఏ ఎం సి వైస్ చైర్మన్ సయ్యద్ అఖిల్, టి పి సి సి సెక్రటరీ బండ శంకర్,సీనియర్ నాయకులు బాలే శంకర్, సి ఐ కరుణాకర్ కౌన్సిలర్ లు,మాజీ కౌన్సిలర్ లు, పట్టణ నాయకులు వార్డు అధికారులు మున్సిపల్ అధికారులు మహిళలు పాల్గొన్నారు.




## భారతదేశం నా మాతృభూమి

- ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి వెంకట సుబ్బారావు జయంతి
- విక్కుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 10:**

భారతదేశం నా మాతృభూమి జాతీయ ప్రతిజ్ఞ పదశిల్పి, బహుభాషా కోవిదుడు పైడిమర్రి వెంకట సుబ్బారావు 110వ, జయంతి సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో పైడిమర్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ" భారతదేశానికి 'భారతదేశం నా మాతృభూమి' అంటూ ప్రతిరోజూ పాఠశాలల్లో మనం చదివే జాతీయ ప్రతిజ్ఞను అందించిన గొప్ప దేశభక్తుడు, బహుభాషవేత్త పైడిమర్రి వెంకట సుబ్బారావు అని, 1962లో చైనా యుద్ధం తర్వాత విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించేందుకు పైడిమర్రి ఈ ప్రతిజ్ఞను రచించారని, పైడిమర్రి నల్గొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో 1916 జూన్ 10న జన్మించారని, సంస్కృతం, హిందీ ,ఇంగ్లీష్, అరబిక్ భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి 'కాలభైరవుడు' అనే నవల, 'మనిషికెంత భూమి కావాలి ?'గీతా భాష్యం' వంటి గొప్ప రచనలు చేశారని, 1962లో విశాఖపట్నంలో జిల్లా ట్రెజరీ ఆఫీసర్ గా పనిచేస్తున్నప్పుడు పైడిమర్రి ప్రతిజ్ఞను రాశారని, నాటి విద్యాశాఖ మంత్రి పీవీజీ రాజు దీనిని పాఠశాలల్లో ప్రవేశపెట్టారని, సుదీర్ఘ కాలం పాటు రచయిత పేరు లేకుండానే ఈ ప్రతిజ్ఞ కొనసాగిందని, ఆ తర్వాత తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఆయన పేరును పాఠ్యపుస్తకాలలో ముద్రించి సముచిత గౌరవాన్ని అందించిందని, దేశానికి జాతీయ ప్రతిజ్ఞని అందించిన మహనీయుడు పైడిమర్రిని మనందరం నిత్యం స్మరించుకోవాలని, ఆయన జయంతి, వర్ధంతి లను ప్రభుత్వమే అధికారికంగా ప్రతి ఏటా ఘనంగా జరపాలని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి హైదరాబాద్ లో ట్యాంక్ బండ్ పై పైడిమర్రి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని" పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్చేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, పులి శారద మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముగ్గురు భారత నావికులు గల్లంతు ఒమన్‌లో వాణిజ్య నౌకపై దాడి..

ఒమన్ తీరంలో వాణిజ్య నౌక సెట్టెబెల్లోపై బుధవారం అమెరికా జరిపినట్టుగా భావిస్తున్న దాడిలో ముగ్గురు భారత నావికులు గల్లంతు కాగా, 21 మందిని రక్షించారు. ఈ ఘటనను ఖండిస్తూ భారత్ ఒక ప్రకటన చేసింది. అలాగే అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసింది. ఒమన్‌లోని భారత దౌత్య కార్యాలయం పరిస్థితిని సమీక్షిస్తున్నదని తెలిపింది. గల్లంతైన భారత నావికుల కోసం ఒమన్ నౌకా అధికారులు గాలింపు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నది. ఆ ప్రాంతంలో ప్రయాణిస్తున్న నౌకలపై దాడులు జరగడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. పశ్చిమాసియాలో తిరిగి శాంతిని నెలకొల్పేందుకు వెంటనే కాల్పుల విరమణ పాటించాలని కోరింది.

## రజక మైనర్ బాలికపై అత్యాచారం చేసిన గౌస్ పాష్ షను వెంటనే అరెస్టు చేయాలి

### బీసీ హక్కుల సంఘం ఉద్యమ నేత సుంకేట పోశెట్టి

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 10**



ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ జి ప్రైడే అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా పనిచేస్తున్న చాకలి వృత్తి ధారుడైన రేగల రమేశ్ పార్వతుల కుమార్తె 12.సంవత్సరములు,మైనర్ బాలికపై అదే అపార్ట్మెంట్ చెందిన గౌస్ పాషా47సం, అత్యాచారానికి,పాల్బడి నందుకు ఆబాలిక కేకలు వేయడంతో,తానుచేసిన అత్య చారం. బయటపడుతుందన్న, భయంతో ఆబాలికను 3అంతస్తుల భవనం నుండి కిందకు,నెట్టి హత్య ప్రయత్నం చేసిన గౌస్ పాషాను తక్షణమే శిక్ష పడేటట్లు పోక్సో,మరియు మర్డర్ కేసు నమోదు చేసి చట్టపరమైన కటిన చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ఆబాలిక కుటుంబానికి అన్ని విధాలుగా,ప్రభుత్వం ఆదుకొని,న్యాయం చేయాలని, తెలంగాణ రజక ఉద్యమ వేదిక రాష్ట్ర కన్వీనర్ సుంకేట పోశెట్టి డిమాండ్ చేశారు.లేనిఎడల బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామనిఆయనఅన్నారు.ఇలాంటి దుర్మార్గుల నుండి రజకులకు న్యాయం జరగటానికోసం, వెంబడే రజకుల కోసం రజక రక్షణ చట్టం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



## కొండగట్టు అంజన్న సన్నిధిలో "నందమూరి" ఫ్యామిలీ

### జూనియర్ ఎన్టీఆర్ తల్లి, అత్తమ్మ ప్రత్యేక పూజలు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 10.**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని బుధవారం సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ తల్లి షాలిని నందమూరి, అత్తమ్మ నార్నే మల్లీశ్వరి బుధవారం దర్శించుకున్నారు. నార్నే మల్లీశ్వరి హనుమాన్ దీక్ష చేపట్టిన సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి చేరుకోగా వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. దేశ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, కుటుంబ సభ్యుల ఆయురారోగ్యాల కోసం స్వామివారిని ప్రార్థించారు. ఎన్టీఆర్ కుటుంబానికి కొండగట్టు అంజన్న అంటే అపారమైన భక్తి విశ్వాసాలు ఉన్నాయి.

# మతిభ్రమించి మాట్లాడుతున్న పుట్ట మధు

### కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక

**మంథని, జూన్ 10 (ప్రజాతీర్పు)**



మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. పుట్ట మధు ఇటీవల చేస్తున్న వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని, రాజకీయ ఉనికి కోసం అనవసర ఆరోపణలు చేస్తున్నారని వారు మండిపడ్డారు.మంగళవారం కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన జైలు భరో కార్యక్రమంలో పుట్ట మధు మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుపై చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. వ్యక్తిగత విషయాలను యూట్యూబ్‌లో బహిర్గతం చేసిన పూదరి సత్యనారాయణ గౌడ్‌ను పోలీసులు విచారణ నిమిత్తం స్టేషన్‌కు తీసుకెళితే, చట్ట ప్రక్రియలో జోక్యం చేసుకుంటూ తమ కార్యకర్తలను విచారించవద్దని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. చట్టం తన పని తాను చేసుకుంటుందని, దానికి శ్రీధర్ బాబు లేదా శ్రీను బాబుకు ఎలాంటి సంబంధం లేదని ప్రశ్నించారు. కేటీఆర్‌ను ఉద్దేశించి ఇదేనా మీ నాయకులకు నేర్పిన సంస్కారం అని నిలదీశారు. గత పదేళ్ల పాలనలో ఎన్నో అరాచకాలు, హత్యలు జరిగినప్పటికీ ఇప్పుడు రాజ్యాంగం గురించి నీతులు చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. శ్రీధర్ బాబు రాజ్యాంగబద్ధంగా మంత్రి పదవిలో కొనసాగుతూ తెలంగాణ రాష్ట్రంతో పాటు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. శ్రీను బాబు ప్రజల్లోనే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుండటాన్ని ఓర్వలేకనే కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే రోజుల్లో పుట్ట మధుకు రాజకీయ భవిష్యత్తు ఉండదని, అందుకే శ్రీధర్ బాబు, శ్రీను బాబులపై విమర్శలు చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు. ప్రతి విషయాన్నీ బహుజనవాదం పేరుతో సమర్థించుకునే పుట్ట మధు, శాంతిభద్రతలను కాపాడుతున్న పోలీసు అధికారులను దుర్భాషలాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు కూడా బహుజన సమాజానికి చెందిన వారేనని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని రద్దు చేయాలని గతంలో కేసీఆర్ వ్యాఖ్యానించారని, అదే రాజ్యాంగాన్ని ఇప్పుడు చూపిస్తూ మాట్లాడడం విరుద్ధ వైఖరికి నిదర్శనమని అన్నారు. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనంటూ అధికారులను, ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని, వారి బెదిరింపులకు ఎవరూ భయపడరని పేర్కొన్నారు. తనను తాను మాస్ లీడర్‌గా చెప్పుకుంటున్న పుట్ట మధుకు కాంగ్రెస్ పార్టీలో కూడా అనేక మంది ప్రజాదరణ కలిగిన నాయకులు ఉన్నారని చెప్పారు. శ్రీధర్ బాబు సూచనల మేరకు తాము శాంతంగా, ఓర్పుతో వ్యవహరిస్తున్నామని, కానీ దానిని బలహీనతగా భావించవద్దని హెచ్చరించారు. ఒక కనుసైగ చేస్తే నీ రూపురేఖలు లేకుండా చేస్తామని చేసిన వ్యాఖ్యలను కూడా పునరుద్ఘాటించారు. ఇకపై శ్రీధర్ బాబు, శ్రీను బాబులపై నోటికి వచ్చినట్లు మాట్లాడితే సహించబోమని, మతిభ్రమించి చేస్తున్న వ్యాఖ్యలను వెంటనే నిలిపివేయాలని పుట్ట మధుకు హెచ్చరిక జారీ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశిభూషణ్ కాచే, సూరయ్యపల్లి సర్పంచ్ ఆర్ల నాగరాజు, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, మాజీ ఏఎంసీ చైర్మన్ అజీమ్ ఖాన్‌తో పాటు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దేశ చరిత్రలో మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం కొత్త దిశ నిర్దేశించింది

మంత్రి పొన్నం ప్రభాకరం

**( హరి కృష్ణ, ప్రజాతీర్పు కరీంనగర్ సిటీ కరెస్పాండంట్ ) జూన్ 10:**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే కార్యక్రమాలను అమలు చేస్తోందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడమే కాకుండా, వారిని ఆర్టీసీ బస్సుల యజమానులుగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనని మంత్రి పేర్కొన్నారు. మహిళా శక్తి పథకం కింద మండల మహిళా సమాఖ్యలు తమ సొంత నిధులైన రూ. 199.08 కోట్ల పెట్టుబడితో 553 ౨+ూ=జ బస్సులను కొనుగోలు చేసి సంస్థకు అద్దెకు ఇవ్వడం మహిళల ఆర్థిక స్వావలంబనకు, సమిష్టి శక్తికి ప్రతీకగా నిలిచిందన్నారు. ఒకప్పుడు రుణాల కోసం ఎదురుచూసిన స్వయం సహాయక సంఘాల మహిళలు నేడు ఆస్తుల యజమానులుగా, పెట్టుబడిదారులుగా ఎదగడం తెలంగాణ ప్రభుత్వ మహిళా సాధికారత విధానాలకు నిదర్శనమని మంత్రి తెలిపారు. ఒక్కో బస్సుకు నెలకు రూ. 69,468 అద్దె లభిస్తుండగా, మొత్తం 553 బస్సుల ద్వారా ప్రతి నెల రూ. 3.84 కోట్ల ఆదాయం మహిళా సమాఖ్యలకు అందుతోందన్నారు. ఇప్పటివరకు రూ. 20.34 కోట్ల అద్దె ఆదాయం మహిళా సంఘాలకు చేరడం ఈ పథకం విజయాన్ని స్పష్టంగా చాటుతోందని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు కేవలం లబ్ధిదారులుగా కాకుండా ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు, ఆస్తుల యజమానులు, ఆదాయ సృష్టికర్తలుగా మారుతున్నారని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కూడా ఈ పథకం ఎంతో దోహదపడుతోందన్నారు. అదేవిధంగా మహాలక్ష్మి పథకం విజయవంతమైన అమలులో ఈ బస్సులు కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఇప్పటివరకు 315 కోట్లకు పైగా మహిళా ప్రయాణికులు లబ్ధి పొందారని చెప్పారు. ఈ పథకం ద్వారా మహిళలు సుమారు రూ. 10,950 కోట్ల ప్రయాణ వ్యయాన్ని ఆదా చేసుకోగలిగారని పేర్కొన్నారు. మహిళలు ఆదా చేసుకున్న ఈ మొత్తాన్ని కుటుంబ అవసరాలు, పిల్లల విద్య, ఆరోగ్యం, స్వయం ఉపాధి మరియు చిన్న వ్యాపారాల కోసం వినియోగిస్తున్నారని మంత్రి వివరించారు. మహిళల చేతిలో మిగిలే ప్రతి రూపాయి కుటుంబ అభివృద్ధికి, సమాజ పురోగతికి దోహదపడుతుందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మహిళా సమాఖ్యలకు మొత్తం 61 బస్సులు కేటాయించబడినట్లు మంత్రి తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాకు 16, రాజన్న సిరిసిల్ల జిల్లాకు 12, పెద్దపల్లి జిల్లాకు 15, జగిత్యాల జిల్లాకు 18 బస్సులు కేటాయించామని చెప్పారు. దీంతో ఆయా జిల్లాల్లో బస్సుల కొరత తగ్గి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందడంతో పాటు మహిళా సంఘాలు స్థిరమైన ఆదాయ వనరును పొందనున్నాయని మంత్రి పేర్కొన్నారు. మహిళలను లబ్ధిదారుల నుంచి యజమానులుగా, భాగస్వాములుగా తీర్చిదిద్దడం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం. మహిళా శక్తి పథకం ఆ దిశగా దేశానికే ఆదర్శంగా నిలిచే విప్లవాత్మక కార్యక్రమం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.



## వార్డు సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జూన్ 10:**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని 11, 24 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. స్థానిక ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు, అవసరాలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై ప్రజలు చేసిన వినతులను శ్రద్ధగా విన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే వార్డు సభల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతి సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజల సూచనలు, సలహాలు అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి కరెంటు వైరింగ్ సామాన్లు అందించిన పెద్ద కిష్టాపురం సర్పంచ్ గంగావత్.రాంసింగ్ నాయక్

**(పగడాల రామారావు) ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 10**



గార్ల స్థానిక మండల పరిధిలోని పెద్ద కిష్టాపురం గ్రామపంచాయతీ నివాసులు ఎస్.కె చాందిని ఌ/శీ ఆఫ్బాబా ఇందిరమ్మ ఇంటి కి బుధవారం పెద్ద . కిష్టాపురం సర్పంచ్ గంగావత్ రామ్ సింగ్ నాయక్. నిరుపేదలైనవారికోరిక మేరకు వాళ్ల ఇంటి కి అవసరమైన కరెంటువైరింగ్ సామాన్లు (సుమారు 20వేల రూపాయల )విలువైన సామాన్లు అందించినారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ హరినాయక్,జక్కుల రమేష్ యాదవ్, గంగావత్ రాజ్ కుమార్, పాల్గొన్నారు.



## రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు టేకులపల్లి) జూన్ 10**

టేకులపల్లి: రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ, రైతులకు అండగా నిలుస్తున్న ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ బేతంపూడి ఆధ్వర్యంలో "సబ్సిడీపై జీలుగు, జనుములు విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల ఆర్థికాభివృద్ధి మరియు వ్యవసాయ ఉత్పాదకత పెంపుదల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.రైతు కుటుంబాల అభ్యున్నతే రాష్ట్ర అభివృద్ధికి బాట అని పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసఁఎల్లప్పుడూ తమ వంతు కృషి కొనసాగుతుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## "బడిబాట" గీతం ఆవిష్కరణ - విద్యా వెలుగుల వైపు మరో ముందడుగు

**( హరి కృష్ణ , ప్రజాతీర్పు కరీంనగర్ సిటీ కరెస్పాండంట్ ) జూన్ 10**

జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి చిన్నారి పాఠశాల బాట పట్టాలని, ప్రతి గ్రామం విద్యా వికాసానికి నిలయంగా మారాలని సంకల్పంతో రూపొందించిన "బడిబాట" ప్రచార గీతాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డా. అశ్విని తనాజీ వాకడే పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్ఎన్. ప్రశాంత్ రెడ్డి గీతాన్ని కలెక్టర్ గారికి సమర్పించారు. ఈ గీతం కేవలం ఒక పాట కాదు; ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించే ఒక విద్యా ఉద్యమం. ప్రతి బాలబాలికను బడిలో చేర్పించి, నాణ్యమైన విద్య అందించాలనే సందేశాన్ని ఈ గీతం హృదయాలకు చేరవేస్తుంది. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా అశోక్ రెడ్డి , శ్రీనివాస్ వ్యవహరించారు. జడ్పీహెచ్ఎస్ ఒద్యారం పాఠశాలకు చెందిన పదవీ విరమణ పొందిన మాజీ మండల విద్యాధికారి శవెనుగు ప్రభాకర్ రావు కె.బి. శర్మ గరచయిత వెంకటేశ్వర్లు కృషితో ఈ గీతం రూపొందించబడింది. "ప్రతి ఇంటి నుండి ఒక అడుగు బడివైపు... ప్రతి గ్రామం నుండి ఒక అడుగు విద్యావైపు..." అనే సందేశంతో రూపొందిన ఈ గీతం జిల్లా వ్యాప్తంగా బడిబాట కార్యక్రమానికి స్ఫూర్తినిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచడంలో కీలక పాత్ర పోషించనుంది. "విద్యే శక్తి... విద్యే భవిష్యత్తు... బడిబాటే ఆ భవిష్యత్తుకు బంగారు బాట" అనే సందేశంతో జిల్లాలోని తల్లిదండ్రులు, ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి, తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యాశాఖ పిలుపునిచ్చింది.

# రాజారాంపల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జూన్ 10 :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని రాజరాంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు సంగ రమేష్ యాదవ్ అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి పాలన ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. వర్షాకాలం లో సంభవించే సీజనల్ వ్యాధుల నియంత్రణకు సన్నద్ధం,ఘన వ్యర్థాల నిర్వహణ, సురక్షిత త్రాగునీరు, జల సంరక్షణ- మన సంరక్షణ, మొక్కల పెంపకం, వన మహోత్సవం అలాగే వర్షపు వరద నీరుపై చర్యలు, ఓటర్ల జాబితా పై ప్రత్యేక సమగ్ర సవరణ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామ ప్రజల సమస్యలపై, ఇందిరమ్మ ఇండ్లు, నూతన పింఛన్లు గూర్చి గ్రామసభ లో చర్చించనైనది. ఈ కార్యక్రమం లో ఎండపల్లి మండల ఎంపీడీవో డి. కృపాకర్, తహసిల్దార్ అనిల్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఎఈ సాయి, వ్యవసాయ విస్తరణాధికారి లావణ్య, విద్యుత్ ఏఈ బండి సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి దాసరి మల్లేశం, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మంచిర్యాల : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 53వ వార్డు సభ

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్ ) జూన్ 10**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని 53వ డివిజన్ లో, ఏర్పాటు చేసిన వార్డు సభా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీ దర్ని మధుకర్ హాజరై వివిధ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందచేయాలనే సదుద్దేశ్యం తో చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ ఏర్పాటు చేసిన వార్డు సభలో ప్రభుత్వ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల కొరకు అధికారులను అందుబాటులో ఉంచడం జరిగిందని, డివిజన్ లో అర్హులైన వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని,అదేవిధంగా డివిజన్ ఏదైనా పారిశుధ్య,నీటి సరఫరా,రోడ్ల మరమ్మతులు,విద్యుత్ దీపాల సమస్యలు,శాంతి భద్రతల సమస్యలు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నూర్జహాన్ బేగం , మంచిర్యాల ౨౫ మజారుద్దీన్ ,విద్యుత్ శాఖ,వ్యవసాయ శాక,హౌసింగ్ బోర్డు అధికారులు, డివిజన్ ఆఫీసర్స్,మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## జిడిఆర్ ప్రతిభ పురస్కారల జాబితా విడుదల

జిడిఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే, ప్రజా తీర్పు భైంసా) జూన్ 10**



గత మార్చిలో జరిగిన పదవ తరగతి పరీక్షలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల జాబితాను జి డి ఆర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ విడుదల చేశారు. పురస్కారానికి ఎంపికైన విద్యార్థులలో జి శశికాంత్ 586 మార్కులు సాధించి ప్రథమ స్థానాన్ని పొందగా, ఎస్ కిరణ్యా 569 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కే.వైష్ణవి 561 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థులను గురువారం సాయంత్రం నాలుగు గంటలకు జిడిఆర్ కృష్ణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో నగదు పురస్కారంతో పాటు సన్మానించనున్నారు. పురస్కారానికి ఎంపికైన విద్యార్థుల సమాచారం కోసం 94413 33315 నంబరుకు సంప్రదించవచ్చు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే వార్డు సభలు

22వ వార్డు కౌన్సలర్ కొర్లపాటి శివ కిరణ్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 10**

లిఇల్లందు: గడప వద్దకే పాలన తీసుకెళ్లే లక్ష్యంతో వార్డు సభలు నిర్వహిస్తున్నామని, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకొని సత్వర పరిష్కారానికి ఇవి దోహదపడతాయని 22వ వార్డ్ కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ అన్నారు.బుధవారం ఇల్లందు పట్టణంలోని 22వ వార్డు వాటర్ ట్యాంక్ ఆవరణలో మున్సిపల్ ఆధ్వర్యంలో వార్డు సభ జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళలు, వృద్ధులు,స్థానికప్రజలుహాజరయ్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, వార్డులో తాగునీరు, పారిశుధ్యం, డ్రైనేజీ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ప్రజల సూచనల మేరకు ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే – ఎస్ ఐ ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి కుటుంబం వివరాలు సక్రమంగా నమోదు చేయించుకోవాలని, దీని ద్వారానే భవిష్యత్తులో అన్ని సంక్షేమ పథకాలు వర్తిస్తాయని వివరించారు. సభలో ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. నూతన పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డులో పేర్ల మార్పు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల కోసం పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందాయి. స్వీకరించిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి అర్హులైన వారందరికీ న్యాయం చేస్తామని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని సమస్యలు పరిష్కరిస్తామని కౌన్సిలర్ భరోసా ఇచ్చారు.మున్సిపల్ కమిషనర్ సందీప్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వార్డు సభలు నిరంతర ప్రక్రియ అని, ప్రతి నెలా ఒకసారి నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అకౌంట్ ఆఫీసర్ జగదీశ్వరి, వార్డ్ ఆఫీసర్ రజిని, జిపిఓ వెంకటరమణ, ఆర్పి మమత, అంగన్వాడి టీచర్లు సక్కుబాయి, యాకమ్మ, కాంగ్రెస్ నాయకులు కోలపురి ఝాన్సీ, ఆలేటి చిన్ని, వార్డు పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్ర

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 10(ప్రజాతీర్పు ):**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు సర్ఫరాజ్, రాజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు శ్రవణ్, మజార్, హైదర్, మహేష్ రెడ్డి, రమేష్, సుశీల్ కుమార్, నరేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదం జరిగితే గాని పట్టించుకోరేమో

- రోడ్డు పనుల నిర్లక్ష్యం ప్రమాదాల ఊబిలో దేగాం గ్రామం
- 161 జాతీయ రహదారిపై సూచిక బోర్డులు ఏర్పాటు చేయను వైనం ?

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 10**

నిర్మల్ జిల్లా భైంసా మండలం దేగాం గ్రామంలో అసంపూర్తిగా రహదారి పనులు ప్రమాదాలకు నిలయంగా మారి మెయిన్ రోడ్డు దేగాం గ్రామంలో ప్రధాన జాతీయ రహదారి 161 భైంసా నుండి వయా బోధన్ వరకు జాతీయ రహదారి పనులు అసంపూర్తిగా నిర్మాణం జరుగుతున్నాయి. నిర్మాణ పనులు ప్రారంభమై దాదాపు సంవత్సరం గడుస్తున్నప్పటికీ ఇప్పటికీ పూర్తి కాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. ఈ రహదారికి అనుసంధానంగా ఉన్న ఇతర గ్రామాల్లో పనులు పూర్తయినప్పటికీ, దేగాం గ్రామంలో మాత్రం పనులు నత్త నడకనగా సాగుతుండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండటంతో, ప్రతిరోజు వాహనదారులు ప్రమాదాలు గురవుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్ సమీపంలో రహదారి ఇరుకుగా మారడంతో ప్రయాణికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానిక గ్రామ ప్రజలు కోరుతున్నారు. గతంలో ఇదే ప్రాంతంలో ఒక వ్యక్తి రాష్ట్ర ప్రభుత్వం చే నడపబడుతున్న ఎలక్ట్రిసిటీ బస్సు కిందపడి మరణించడం జరిగింది. ఈఘటన గ్రామ ప్రజలకు కలచివేసింది. అయినప్పటికీ, శాశ్వత పరిష్కారం లభించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తంమవుతోంది. అంతేకాకుండా నిన్న అర్ధరాత్రి ఒక కారు కొత్తగా నిర్మించిన వంతెన పక్కన గుంతలో పడటంతో, ఐదుగురు నుంచి ఆరుగురు వరకు గాయపడినట్లు సమాచారం. ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు,జరుగుతున్నప్పటికీ,సంబంధిత అధికారులు. ప్రజా ప్రతినిధులు, తగిన చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ ప్రజలంతా ఐక్యంగా ముందుకు వచ్చి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు,అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధితఅధికారులు,స్పందించి రహదారి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ,ప్రమాదాలు జరిగాక ముందే తగిన భద్రత చర్యలు భద్రత చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలే నాణ్యమైన విద్యకు చిరునామాలు

- మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల నమోదు కార్యక్రమం నిర్వహణ

**మంథని, జూన్ 10 ( ప్రజాతీర్పు)**

మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా జూన్ 06 నుంచి 12 వరకు నిర్వహిస్తున్న ప్రవేశాల నమోదు కార్యక్రమం ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఆడెపు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు నాణ్యమైన విద్యకు చిరునామాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం కళాశాలలో చదువుతున్న విద్యార్థులు తమ గ్రామాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులను కళాశాలలో చేరేందుకు ప్రోత్సహించాలని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధన, ఆధునిక వసతులు, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అవకాశాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు పొందుతూ తమ ఉన్నత విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దోస్తు కో-ఆర్డినేటర్ కర్నాటి కృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, బోధనేతర సిబ్బంది సుధాకర్, రాజు, దుర్గరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మల్యాల కరుణాకర్

నియామక ఉత్తర్వులు అందజేసిన

డా. కావేటి సతీష్ యాదవ్

**(దుర్గం నగేష్ , ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 10**



తెలంగాణ ఉద్యమకారుల సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా మల్యాల కరుణాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కావేటి సతీష్ యాదవ్ బుధవారం నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా డా. సతీష్ యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో మల్యాల కరుణాకర్ విశేష సేవలు అందించారని తెలిపారు. 2009లో ఏర్పాటైన తెలంగాణ జేఏసీలో కీలక బాధ్యతలు నిర్వర్తించడంతో పాటు, 2010లో తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటులో తెలంగాణ ఉద్యమ నాయకుడు ప్రొఫెసర్ కోదండరామ్‌తో కలిసి కరుణాకర్ ముఖ్యపాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమం పట్ల ఆయనకున్న అంకితభావం, ఉద్యమ నేపథ్యం, ప్రజలతో ఉన్న అనుబంధాన్ని గుర్తించి జిల్లా అధ్యక్ష పదవిని అప్పగించినట్లు డా. సతీష్ యాదవ్ వివరించారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మల్యాల కరుణాకర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు పిడమర్తి రవి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కావేటి సతీష్ యాదవ్తో పాటు సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల త్యాగాలను భావితరాలకు చాటిచెప్పే దిశగా సంఘాన్ని ముందుకు తీసుకెళ్తానని ఆయన పేర్కొన్నారు.

# రోడ్డు ప్రయాణంలో అవగాహన, చైతన్యం, మార్పు రావాలి





- అడిషనల్ డీజీపి సంజయ్ కుమార్ జైన్.

**(వంజరపు ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట ) జూన్ 10**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం మాసాయిపేట మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు మాసాయిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రామ సభలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, పరిసరాల పరిశుభ్రత , అవగాహన కార్యక్రమం నిర్వహించి పోలీసు ల ఆధ్వర్యంలో విద్యార్థులు, పౌరులు లతో కలిసి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ర్యాలీ నిర్వహించి అనంతరం పౌరులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. పరిసరాల పరిశుభ్రత, అరైవ్ అలైవ్ ఈ అవగాహన ర్యాలీ, అవగాహన సదస్సుకు జిల్లా కలక్టర్ ప్రతిమా సింగ్,అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్,ఎస్పీ శ్రీనివాస్ రావు హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. పౌరులతో కలసి ర్యాలీ నందు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ .. ప్రజల భాగస్వామ్యం తోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని గ్రామసభలతో ప్రజా సమస్యల పరిష్కారం పచ్చదనం, పారిశుధ్యంపై దృష్టి సారించాలి తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ పక్కాగా జరగాలని.. బహిరంగ ప్రదేశాల్లో అస్సలు చెత్త వేయకూడదని, తగుల బెట్టకూడదన్నారు పర్యావరణ పరిరక్షణ లో భాగం గా చెత్త విభజన, పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలకి అధికారులు అవగాహన కల్పించాలన్నారు వర్షాకాలం నేపథ్యంలో పారిశుధ్య నిర్వహణకు ప్రాధాన్యమివ్వాలని... పైపులైన్లకు మరమ్మత్తులు, నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలన్నారు. జిల్లా అభివృద్ధి, జిల్లా రక్షణ , పౌరుల రక్షణ ముఖ్యమైనది, పౌరుల భద్రత రక్షణలో పోలీసు శాఖ అనుక్షణం పని చేస్తుంది అని కలెక్టర్ తెలిపారు . ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అనేక రకాల అవగాహన కార్యక్రమాలు, గ్రామ సభలు నిర్వహిస్తున్నాం ప్రజలను చైతన్య పరుస్తున్నాం అన్నారు. అడిషనల్ డీజీపి సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ..జిల్లా వ్యాప్తంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రోడ్డు ప్రమాదాల నివారణలో, రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అధికారులు సంకల్పంతో పని చేయాలి పోలీస్, రోడ్డు ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. రోడ్డు ప్రమాద క్షతగాత్రులను కాపాడి సహాయసహకారాలు అందిస్తే రహవీర్ గా గుర్తింపు వస్తుంది అన్నారు, రహదారి భద్రత ప్రతి ఒక్కరి భద్రత కార్గిల్ యుద్ధం మొత్తంలో 3600 మంది మాత్రమే చనిపోయారని రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి మూడు నిమిషాలకు ఒక మరణం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రోడ్డు భద్రత అంటే రోడ్డు పై ప్రయాణం చేసేసమాజంలో ప్రజలు, వాహనదారులు సురక్షితంగా గమ్యం చేరడం. ప్రతి సంవత్సరంకాలంలో తెలంగాణ వ్యాప్తంగా 7500 కు పైగా ప్రాణాలు కోల్పోతున్నారు అన్నారు, మన జిల్లాలో సగటున సంవత్సరానికి 250 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. అధిక ప్రమాదాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త వల్లనే సంభవిస్తున్నాయి, తప్పుడు మార్గంలో వాహనాలు నడపడం, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, పిల్లలు వాహనాలు నడపడం, రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలపడం, అతివేగంగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి వీటిని నిర్మూలించాలంటే ప్రతి ఒక్కరు జాగ్రతగా అవగాహనలో వాహనాలు నడపాలి, రోడ్లపై ప్రయాణ సమాజంలో చైతన్యం మార్పు రావాలి అన్నారు. పోలీసు శాఖ అనుక్షణం అవగాహన కల్పిస్తూ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహిస్తున్నది అన్నారు. డ్రైవింగ్ చేయాలాంటే, అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలి అన్నారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు ఎక్కువ మంది హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకోక పోవడం వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోయారు అని గంకాలు చెప్తున్నాయి అన్నారు. విద్యాసంస్థలు ప్రారంభం అవుతున్నాయి విద్యార్థులను బస్సులు, ఇతర వాహనాలు కండిషన్ లేకుంటే సీజ్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. , రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేశారు. పోలీసు కళాబృందం వారు పాటలతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,రవాణా శాఖ అధికారి శ్రీకాంత్ చక్రవర్తి ,తూప్రాన్ ఆర్డీవో బావయ్య సర్పంచ్ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశం, ఎమ్మార్వో జ్ఞాన జ్యోతి, ఎంపీడీవో విఘ్నేశ్వర, పాలకవర్గం, అన్ని గ్రామాల సర్పంచులు, గ్రామస్తులు మరియు గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యం మధ్య జరిగిన చర్చలు విఫలం.

సమ్మెను తీవ్రతరం చేస్తామన్న యూనియన్ నాయకులు

**( పగడాల రామారావు ప్రజా తీర్పు బయ్యారం మండల ప్రతినిధి) జూన్ 10**

బయ్యారం స్థానిక మండల పరిధి కొత్తపేట పూర్ణ టైల్స్ 10/06/2026 న తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యం మధ్య చర్చలు జరిగినాయి. ఈ చర్చలకు బుధవారం మహబూబాబాద్ జిల్లా భద్రాది కొత్తగూడెం యూనియన్ నాయకులు పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యం హాజరైనారు. కార్మికుల న్యాయమైన వేతనాలు పెంచాలని కార్మికుల డిమాండ్స్ ఆమోదించాలని యాజమాన్యమును కోరడం జరిగింది. కార్మికుల వేతనాలు పెంచడం కుదరదని మొండివైఖరితో వ్యవహరించిన పెంకు ఫ్యాక్టరీ యాజమాన్యం. పెంకు యాజమాన్యం మొండివైఖరిని నిరసిస్తూ ఈ నెల 12/ 6/ 2026న బయ్యారం మండల కేంద్రంలో భారీ నిరసన ప్రదర్శన ఏర్పాటు చేసిన తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. పెంకు కార్మికులు చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు గురవుతున్నారు ఇప్పటికైనా పెంకు ఫ్యాక్టరీ యజమాన్యం మొండి వైఖరి వీడనాడి కార్మికులతో చర్చలు జరపాలని లేనియెడల ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మములో తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వై బాగుల శ్రీను. తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ ముఖ్య నాయకులు వంగూరి వెంకన్న ఎస్.కె పాషా సాంబయ్య బుగ్గ రవి రామచంద్రు గణేష్ భానోత్ ఊట్ల భూక్య లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటకలోనూ ఎరువులకు కటకట

తెలంగాణలోనే కాదు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటకలోనూ ఎరువుల కోసం అన్నదాతలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దుకాణాల ముందు భారీ క్యూలలో రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారు. ఖరీఫ్ నాట్ల కు ముందు రైతులందరికీ తగినంత డీఏపీ ఎరువులను సరఫరా చేయాలని డిమాండు చేస్తూ, కృత్రిమ కొరత ద్వారా ఎరువుల ధరలను పెంచే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ కర్ణాటక ప్రాంత రైతు సంఘ(కేపీఆర్ఎస్) వేదికగా రైతులు కలబురిగిలోని తాలూకా వ్యవసాయ ఉత్పత్తి సహకార మార్కెటింగ్ సొసైటీ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర హోం మంత్రి ప్రియాంక్ ఖర్గేని ఉద్దేశించిన వినతి పత్రాన్ని నిరసనకారులు ప్రాంతీయ కమిషనర్, డిప్యూటీ కమిషనర్, వ్యవసాయ సంయుక్త డైరెక్టర్ ద్వారా అందచేశారు. కేపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శరణ్‌బసప్ప మాంషెట్టి ప్రదర్శనలో మాట్లాడుతూ ఎరువుల కొరత సహజంగా జరగడం లేదని, వ్యాపారులు, ఏజెంట్లు కృత్రిమంగా కొరతను సృష్టిస్తున్నారని అన్నారు.



# అక్రెడిషన్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ భావేష్ మిశ్రా

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 10**

జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా,జరుగుతోందనిఈ కార్డుల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్రిడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది తీవ్రమైన అంశమని పేర్కొంటూ, ప్రభుత్వం ఉచితంగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో)కి లేదా నేరుగా తమకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# యూకేలో వలస వ్యతిరేక నిరసనలు

యూకేలో మంగళవారం వలస వ్యతిరేక నిరసనలు వెల్లువెత్తాయి. ఉత్తర ఐర్లాండ్‌లో సూడాన్‌కు చెందిన 30 ఏండ్ల వ్యక్తి కత్తితో ఒక పౌరుడి తల నరకడానికి యత్నించడం యూకే వాసులను షాక్‌కు గురి చేసింది. ఆ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ కావడంతో యూకే వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. ఉత్తర ఐర్లాండ్ రాజధాని బెల్‌ఫాస్ట్‌లో ముసుగులు ధరించిన నిరసనకారులు వీధుల్లోకి వచ్చి ఇండ్లు, వాహనాలు, బస్సులకు నిప్పంటించారు. పలు చోట్ల పోలీసులపై కూడా దాడులు చేశారు. దాడికి పాల్పడిన వ్యక్తి సూడాన్‌కు చెందిన వలసవాది అని, 2028 వరకు అతనికి రెసిడెన్సీ పర్మిట్ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

# మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం
- అసత్య ఆరోపణలు మానుకోవాలని హెచ్చరిక

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 10 :**




తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ప్రజల్లో విభేదాలు సృష్టించేలా వ్యవహరించడం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తోట చంద్రయ్య, సూర సమ్మయ్య మాట్లాడారు. బహుజనవాదం పేరుతో నియోజకవర్గ ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటని వారు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రి శ్రీధర్ బాబుకు, ఆయన సోదరుడు శీనుబాబుకు లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు నిరాధార ఆరోపణలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి తర్వాత రాష్ట్రంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న వ్యక్తిపై వ్యక్తిగత స్థాయిలో విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. రాష్ట్ర అభివృద్ధి కోసం మంత్రి శ్రీధర్ బాబు ఐటీ కంపెనీలను ఆకర్షిస్తూ, భారీ పెట్టుబడులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. సుమారు రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకువచ్చి, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడిపై అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. భవిష్యత్తులో మంత్రి శ్రీధర్ బాబుపై వ్యక్తిగత దూషణలు, నిరాధార ఆరోపణలు కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీ తరఫున తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ప్రజా జీవితంలో ఉన్న నాయకులు హుందాతనంతో వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, డీసీసీ కార్యదర్శి బుద్ధార్థి బుచ్చయ్య పటేల్, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, మోత్కూరి అవినాష్ గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్ - 2026' పోస్టర్ ఆవిష్కరణ

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 10.**




పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటిచెప్పేలా, భారత ప్రభుత్వ పర్యావరణ, అడవులు ు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మరియు విద్యా మంత్రిత్వ శాఖల సహకారంతో.. తెలంగాణ ప్రభుత్వ తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న "ఏక్ పెడ్ మా కే నామ్" ఉద్యమంలో భాగంగా.. 'నేషనల్ స్టూడెంట్ పర్యావరణ్ కాంపిటీషన్ - 2026' అధికారిక పోస్టర్‌ను జగిత్యాల జిల్లాలో ఘనంగా ఆవిష్కరించారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. రాము ,జాతీయ హరిత దళం జిల్లా కో-ఆర్డినేటర్ మచ్చ రాజశేఖర్, కో-ఆర్డినేటర్లు సత్యనారాయణ, చంద్రశేఖర్ రెడ్డి , మహేష్ , నీరజ, జిల్లా పరీక్షల విభాగం ఎ.సి.జి.శ్రీ నరేందర్, మరియు సంతోష్ కలిసి ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కె రాము గారు మాట్లాడుతూ, ఈ సంవత్సరం విత్తనం నాటడం నుండి మొక్కగా పెంచడం వరకు అనే నినాదంతో విద్యార్థుల్లో పర్యావరణంపై చైతన్యం తెచ్చేందుకు ఈ పోటీలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలల, కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

**ముఖ్యమైన తేదీలు :**

రిజిస్ట్రేషన్ ు క్విజ్ పోటీలు: 15 జూలై నుండి 15 సెప్టెంబర్ 2026 వరకు. **ఫలితాల ప్రకటన:** 20 సెప్టెంబర్ 2026 ఎవరటటవరు పాల్గొనవచ్చు :

విద్యార్థులతో పాటు పర్యావరణ ప్రేమికులు అందరూ పాల్గొనేలా ఈ పోటీలను 5 విభాగాలుగా వర్గీకరించారు:

**మొదటి గ్రూప్:** 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులు. **రెండవ గ్రూప్:** 6వ తరగతి నుండి 8వ తరగతి విద్యార్థులు. **మూడవ గ్రూప్:** 9వ తరగతి నుండి 12వ తరగతి విద్యార్థులు. **నాల్గవ గ్రూప్:** డిగ్రీ , పీజీ మరియు రీసెర్చ్ స్కాలర్స్. **ఐదో గ్రూప్:** ఇతరులు పర్యావరణ ఆసక్తి గల పౌరులు ఎవరైనా.

**బహుమతులు మరియు ధృవీకరణ పత్రాలు (రివార్డులు):**

ఈ పోటీల్లో పాల్గొనే పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల విద్యార్థులు మరియు పౌరులందరికీ ప్రభుత్వం తరఫున డిజిటల్ ప్రశంసా పత్రం (ఈ-సర్టిఫికెట్) అందించబడుతుంది.

**పాల్గొనే విధానం:**

పోటీలో పాల్గొనే అభ్యర్థులు మొక్కలు నాటుతున్నప్పుడు తీసుకున్న ఒక సెల్ఫీ ని అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. విద్యార్థులు సీడ్‌బాల్స్ తయారు చేయడం, మొక్కలు నాటడం వంటి పనుల్లో భాగస్వాములు కావాలి. కాంపిటీషన్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం జిల్లా హరితదళం కోఆర్డినేటర్ మచ్చ రాజశేఖర్ ను సంప్రదించగలరని విద్యాశాఖాధికారి తెలిపారు.



## డాక్టర్ శ్రీధర్ బదిలీ నిలిపివేతపై ఎమ్మెల్యే విజయరమణరావుకు కృతజ్ఞతలు

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 10 :**

పెద్దపల్లి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బదిలీని నిలిపివేయడంలో చొరవ చూపిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యుడు చింతకుంట విజయరమణరావుకు మాదిగ శక్తి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ సన్ని మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విజయరమణరావును శాలువాతో సన్మానించి, పెద్దపల్లి జిల్లా ప్రజల తరఫున అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా బొంకూరి సురేందర్ సన్ని మాదిగ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్యశాలలో సేవలందిస్తున్న డాక్టర్ శ్రీధర్ బదిలీ నిలిపివేతకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్ శ్రీధర్ కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజాభిప్రాయాన్ని గౌరవిస్తూ ఆయన బదిలీని నిలిపివేయడం పట్ల జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే విజయరమణరావు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవాభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ప్రజా సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ఇదే విధమైన చొరవ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం సత్తయ్య గౌడ్, మాదిగ శక్తి జిల్లా అధ్యక్షుడు కళ్ళేపెల్లి రవి, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి రామ్మూర్తి, యాదవ సంఘం నాయకులు మంద భాస్కర్ యాదవ్, యు. వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

## మహిళ ఆత్మ గౌరవానికి భంగం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు, అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) జూన్ 10**

రేపాక గ్రామ పరిధిలో ఫిర్యాదురాలు రణం పోశవ్వ మరియు ఆమె కూతుర్లు ఆరు బయట మంచం వేసుకొని కూర్చుండగా అదే గ్రామానికి చెందిన జోగు మల్లేశం బూతు మాటలు తిట్టగా ఎందుకు తిడుతున్నావని అడిగినందుకు మల్లేశం భార్య రాజవ్వ మరియు అతని కుమారుడు జోగు సందీప్ అను వారు , రణం పోషవ్వ కూతురు రణం రేణుక ను బూతు మాటలు తిట్టి ఇటుకరాయితోటి కొట్టి అలాగే ఆమె వేసుకున్న నైటీని చింపివేసి బెదిరింపులకు పాల్పడిన ముగ్గురు వ్యక్తుల మీద కేసు నమోదు చేసుకొని మహిళ ఆత్మ గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించిన జోగు సందీప్ వయసు 30 ని ఈరోజు అరెస్ట్ చేసి జడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. మహిళలకు , చిన్న పిల్లలను పైన నేరాలను తీవ్రంగా పరిగణించడమే కాకుండా, వారి ఆత్మ గౌరవానికి భంగం కలిగించే విధంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతయాని ఎస్ఐ సిరిసిల్ల అశోక్,తెలియజేసారు.



## మంచిర్యాల : జి వివేక్ వెంకటస్వామి రాష్ట్ర కార్మిక ఉపాధి గనుల శాఖ మంత్రి కి సింగరేణి రిటైర్డ్ కార్మికుల వినతి పత్రం:


**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్) జూన్ 10**

సింగరేణిలో రిటైర్మెంట్ అయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. సింగరేణి వాలంటరీ రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ .=వస్త్రచీశీ:4148/97 ఉదయము 11.30 గంటలకు మంచిర్యాల జిల్లా మందమర్రి ఎల్లందు క్లబ్ నందు జి వివేక్ వెంకటస్వామి కార్మిక మరియు ఉపాధి శిక్షణ గనుల శాఖ మంత్రికి సింగరేణి సంస్థలో రిటైర్డ్ అయిన కార్మికుల సమస్యలు వినతి పత్రం సమర్పించడం జరిగినది1) . సింగరేణి సంస్థలో రిటైర్మెంట్ అయిన కార్మికునికి 10.000 పెన్షన్ ఇవ్వాలి( గతంలో 300 350 నుండి బిలో 6000 తీసుకునేవారు దాదాపుగా 35 వేల మంది కార్మికులు ఉన్నారు ) 2). ప్రతి మూడు నెలలకు పెరిగిన డిఎను పెన్షన్ పొందుతున్న వారికి కలిపి ఇవ్వాలి.3) రిటైర్డ్ అయిన కార్మికులకు బెల్లంపల్లి ఏరియాలో మూడు వేల మందికి సింగరేణి కోటర్స్ ఇచ్చి పట్టా తో సహా అదేవిధంగా ఇతర ప్రాంతాలలో ఉన్నవారికి సొంత ఇంటి కల 250 గజాల భూమి ఇవ్వాలి.4) ప్రభుత్వ పథకాలు అన్ని కార్మికులకు కూడా అమలుపరచాలి.5) కార్మికుని ఆరోగ్యరీత్యా 25 లక్షల వరకు సింగరేణి భరించాలి.6) రిటైర్మెంట్ అయిన కార్మికులు సొంత స్థలం ఉన్న ప్రదేశాలలో సింగరేణి సంస్థ రోడ్డు కరెంటు నీటి సదుపాయాలు కల్పించాలి.7)రిటైర్మెంట్ కార్మికులకు బస్సు. ట్రైన్ ప్రయాణంలో ఉచితంగా అమలుపరచాలి. 8)వివిధ రోగాలతో బాధపడుతున్న వారికి ప్రతి రెండు నెలలకు సరిపోయే మెడిసిన్స్ ఇవ్వాలి.9) వివిధ రోగాలతో హెల్త్ కార్డు పై హాస్పిటల్లో జాయిన్ అయినా వారికి ఆ రోగము పూర్తిగా తగ్గే వరకు దాని ఖర్చులన్నీ సింగరేణి భరించాలి రానుపోలు చార్జీలు ఇవ్వాలి. 10) 11)సింగరేణి లో పనిచేసే దిగిపోయిన మెడికల్ అన్ ఫిట్ అయిన వారి పిల్లల పేర్లు కానీ డేటాఫ్ బర్త్ కానీ తప్పులుంటే సరిదిద్దుకొనుటకు అవకాశం కల్పించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి 12) సింగరేణిలో వాలంటరీ మెడికల్ అండ్ ఫిట్ అయిన కార్మికులకు ఉద్యోగం వద్దనుకున్న( వివిధ కారణాల వల్ల కావచ్చు) వారికి 25 లక్షల రూపాయలు ఇవ్వాలి.పైన తెలిపిన సమస్యలన్నీ మీ ద్వారా పరిష్కారము అవుతాయి అని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న రిటైర్మెంట్ కార్మికులు బూడిది గోపాలకృష్ణ అధ్యక్షులు, గుర్రం గంగయ్య ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బాసబోయిన రవీంద్ర కుమార్, పోటు బాబు, మహిళా కార్యదర్శి కుందారపు శంకరమ్మ, ఉప ప్రధాన కార్యదర్శి దుర్గం శంకర్, కంకటి శంకర్, కే యాదగిరి, ట్రెజరర్ ప్రచార కార్యదర్శులు చిలుకూరి బానయ్య, పత్యం కనకయ్య, కామాద్రి మల్లేష్, లక్సెట్టి పోచమల్లు, పిడుగు నారాయణ, కార్యవర్గ సభ్యులు ముద్దం సత్తయ్య, గంగిశెట్టి శ్రీనివాస్, రామిల్ల లక్ష్మయ్య, చేపూరి మోహన్ గౌడ్, పత్యం రంగయ్య, ఎం లక్ష్మీనారాయణ, అజ్మీర మంగీలాల్, పాల్గొన్నారు.

# సంస్కారంతో కూడిన విద్యే భావితరాలకు దిక్సూచి

- చిన్నారులకు సనాతన ధర్మం, భారతీయ సంస్కృతిపై అవగాహన...
- 250 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ...
- భగవద్గీత పారాయణంతో ఆధ్యాత్మిక వాతావరణం...

**హైదరాబాద్, జూన్ 10(ప్రజాతీర్పు)**



సమాజ అభివృద్ధికి విద్య ఎంత అవసరమో, వ్యక్తిత్వ వికాసానికి సంస్కారం అంతే అవసరం. ఆధునిక విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం, నైతిక విలువలను చిన్నారులకు పరిచయం చేయాల్సిన అవసరం రోజురోజుకూ పెరుగుతోంది. ఈ దిశగా సామాజిక సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలు భావితరాల నిర్మాణానికి దోహదపడుతున్నాయి. కాప్రా డివిజన్ దుర్గానగర్ కాలనీలో కాప్రా భావ్‌సార్ క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం ఈ ఆలోచనకు ప్రతిబింబంగా నిలిచింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఉమేష్ జైతనే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, స్టేషనరీ సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యాంశాలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను కూడా తెలుసుకోవాలని సూచించారు. సనాతన ధర్మం మన జీవన విధానానికి మూలాధారమని, కుటుంబ బంధాలు, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులు, పెద్దలు కలిసి భగవద్గీత పారాయణం చేయడం విశేషంగా నిలిచింది. సాంకేతికత ప్రభావం పెరుగుతున్న ప్రస్తుత తరుణంలో పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడం అవసరమనే సందేశం ఈ కార్యక్రమం ద్వారా ప్రతిధ్వనించింది. విద్యా సామగ్రి పంపిణీ కేవలం సహాయ కార్యక్రమం మాత్రమే కాకుండా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ప్రయత్నమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజ సేవలో భాగంగా ప్రతి ఏడాది విద్యార్థులకు అండగా నిలుస్తున్న క్షత్రియ సమాజ్ సేవలను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించడంతో పాటు మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్య, విలువలు, సంస్కృతి, సేవ అనే నాలుగు అంశాలను ఒకే వేదికపై ఆవిష్కరించిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. చదువుకు చేయూతనిస్తూ, సంస్కారానికి బాటలు వేస్తున్న ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కిషోర్ తాండ్లే, నర్సింగ్‌రావు గోజే, విజయ్ పరాంకర్, అశ్విని అమర్‌నాథ్, మధు, సత్యనారాయణ, నవీన్ గౌడ్, బద్రుద్దీన్, పిల్లి సాయిరామ్, కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రిడిటేషన్ కార్డుల పేరుతో వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 10(ప్రజాతీర్పు ):**



జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ఈ కార్డుల పేరుతో ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా హెచ్చరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డులు ఇప్పిస్తామంటూ కొందరు వ్యక్తులు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇది తీవ్రమైన అంశమని పేర్కొంటూ, ప్రభుత్వం ఉచితంగా జారీ చేసే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.అక్రిడిటేషన్ కార్డుల కోసం ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే వెంటనే సంబంధిత జిల్లా పౌరసంబంధాల అధికారి (డీపీఆర్వో)కి లేదా నేరుగా తమకు సమాచారం అందించాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, అక్రమాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందజేస్తామని, దళారులను నమ్మి మోసపోవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాల కొరకు లక్కీడ్రా ద్వారా విద్యార్థుల ఎంపిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జూన్ 10(ప్రజాతీర్పు ):**

జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య ప్రవేశాల కొరకు విద్యార్థులను బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులతో కలిసి లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వెనకబడిన కులాల విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో కార్పొరేట్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో ఉచిత ప్రవేశ సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. లక్కీ డ్రా లో ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగపరుచుకొని చక్కగా చదువుకొని, ఉన్నతంగా నిలవాలని ఆకాంక్షించారు. లక్కీ డ్రా లో ఎంపిక కాని వారు నిరాశ చెందవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఓ భోజన్న, సహాయ జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి డి. లత, పోషకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ దీర్ఘాయుష్షుతో దేశానికి మరిన్ని సేవలు అందించాలి: బీజేపీ నాయకులు

**కోరుట్ల, జూన్ 10 (ప్రజాతీర్పు)**

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భారత ప్రధాని నిరంతరాయంగా 4,399 రోజులు ప్రధానిగా సేవలందిస్తున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని వేములవాడ రోడ్డులో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రధాని మోదీ పేరిట ప్రత్యేక పూజలు చేసి, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు దేశానికి సేవలు అందించాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా 13 సంవత్సరాలు, ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీ నాయకత్వం దేశ ప్రజలకు ఎంతో మేలు చేసిందని పేర్కొన్నారు. ప్రపంచ వేదికపై భారతదేశ ప్రతిష్ఠను పెంచిన నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు. అలాగే పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమంలో జేఏసీ కన్వీనర్‌గా సేవలందించిన తునికి రాఘవులను, రక్తదాన సేవల ద్వారా అనేక మందికి ప్రాణదాతగా నిలుస్తున్న కటకం గణేష్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ అనూప్ రావు, సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కస్తూరి లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి సుధవేణి మహేష్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు పాల్గొని ప్రసంగించారు.ఇట్టి కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపల్లి సాగర్, కౌన్సిలర్ గుగ్లావత్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు మాసం ప్రసాద్, మాడవేణి నరేష్, సోరుపాక రమేష్, కళాల సాయిచంద్, మైదం సత్యనారాయణ, బెక్కం అశోక్, గోనెల రాజశేఖర్, గుండేటి సంజీవ్, గుద్దేటి రాజేందర్, రాధారపు సత్యనారాయణ, ఉప్పులూటి రాఘవులు, ఎల్లాల నారాయణరెడ్డి, మామిడి మల్లేష్, మామిడి మల్లేష్ రెడ్డి, గడ్డం రాజశేఖర్, నరవేణి విజయ్, బీజేవైఎం నాయకులు దమ్మ సంతోష్, తైదేల ప్రశాంత్, వాసాల సంతోష్, బాల్క ప్రేమ్ సాగర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోయిన్‌పేట్ 6వ వార్డులో నూతన నీటి బోర్ ప్రారంభించిన.. కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి

**మంథని, జూన్ 10 (ప్రజాతీర్పు)**



మంథని పట్టణంలోని బోయిన్‌పేట్ 6వ వార్డులో ఏర్పాటు చేసిన నూతన నీటి బోర్‌ను కౌన్సిలర్ పోతరవేని శ్రీలత క్రాంతి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ఈ నీటి బోర్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ నీటి బోర్ ఏర్పాటు కోసం సహకరించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మనోహర్‌కు బోయిన్‌పేట్ ప్రజల తరఫున పోతరవేని శ్రీలత క్రాంతి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని ఆమె పేర్కొన్నారు.




# అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కు పాలకవర్గం ఏకగ్రీవ ఆమోదం

**హుస్నాబాద్ జూన్ 10 ప్రజాతీర్పు**

హుస్నాబాద్ పట్టణ ప్రజలకు భవిష్యత్‌లో మెరుగైన తాగునీటి సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద ఎల్లమ్మ చెరువు వద్ద చేపట్టనున్న "వాటర్ సప్లై సోర్స్ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్"కు రూ.70 కోట్ల అంచనాలతో ప్రతిపాదనను హుస్నాబాద్ పురపాలక సంఘ పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది.బుధవారం పురపాలక సంఘ కౌన్సిల్ హాలులో చైర్‌పర్సన్ దండి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి వనరులను అభివృద్ధి చేయడం, నీటి సరఫరా వ్యవస్థను మరింత బలోపేతం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని సమావేశంలో వివరించారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలు కానున్న ఈ ప్రాజెక్టు హుస్నాబాద్ పట్టణ అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది. ప్రాజెక్టు అమలులోకి వస్తే పట్టణ ప్రజలకు దీర్ఘకాలికంగా నాణ్యమైన తాగునీటి సరఫరా అందుబాటులోకి రావడంతో పాటు భవిష్యత్ నీటి అవసరాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ రవీందర్ , కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పురపాలక కమిషనర్ టి. మల్లికార్జున్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బైండోవర్ నిబందనలు ఉల్లంగించిన వ్యక్తికి 45 రోజుల జైలు శిక్ష

- అలవాటుగా నేరాలకు పాల్పడకుండా, ప్రజా జీవనానికి భంగం కలిగించకుండా సత్ప్రవర్తనతో నడుచుకోవడానికే బైండోవర్.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్ ,ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూన్ 10**



చివ్వెంల మండల మరిదిలోని దూరాజపల్లి తెల్లబండకాలనికి చెందిన 43 సమత్సరాల రాపాణి శ్రీను గతంలో జరిగిన కొట్లాట విషయం లో చివ్వెంల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి, సత్ప్రవర్తన గురించి తేది 04.11.2025 రోజున మండల ఏక్సిక్యూటివ్ మాజిస్ట్రేట్ (తహశీల్దార్) గారి వద్ద 3 లక్ష రూపాయల పూచీకత్తుతో బైండోవర్ చేయడం జరిగినది అని చివ్వెంల ఎస్సై మహేష్ తెలిపారు. సదరు వ్యక్తి బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి నేరానికి పాల్పడగా చివ్వెంల పోలీస్ స్టేషన్ నందు మరో కేసు నమోదు చేయడం జరిగింది. బైండోవర్ నిబందనలు ఉల్లంగిశీచినాడు అని ఈ రోజు అతనిని మండల న్యాయదారికారి వద్ద హాజరు పరచిగా, బైండోవర్ నిబందనలపై పూచీకత్తు నగదు 3,00,000/- జరినామ విధించగా, శ్రీను చెల్లించనంధున తహశీల్దార్ గారి ఉత్తర్వ్యాలపై 45 రోజుల పాటు జైలుకు పంపించనైనది, కావున బైశీడోవర్ చేయబడిన వ్యక్తులు సత్ప్రవర్తనతో ఉండాలని చివ్వెంల ఎ౯ మహేశ్వర్ హెచ్చరించారు.

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 10(ప్రజా తీర్పు )**



భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి విస్తృతంగా నిర్వహించి విజయవంతం చేయాలని అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తాటి అనంతరం మండలానికి చెందిన కొంతమంది పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తాటి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామాలు, తండాలు, కాలనీలు, ప్రతి ఇంటి వరకు చేరుకుని పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించి కొత్త సభ్యులను నమోదు చేయాలని సూచించారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందని, ఆ సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం కేవలం ఒక ప్రక్రియ కాదని, పార్టీని మరింత బలోపేతం చేసే ఉద్యమంగా భావించాలని ఆయన పేర్కొన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. యువత, మహిళలు, రైతులు, కార్మికులు, వివిధ వర్గాల ప్రజలను సభ్యత్వ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడానికి సభ్యత్వ నమోదు కార్యక్రమం పునాదిగా నిలుస్తుందని తాటి తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర అమూల్యమని కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి కోసం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేసి సభ్యత్వ నమోదు లక్ష్యాలను అధిగమించాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ పార్టీపై విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో సమావేశాలు, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించి సభ్యత్వ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. అశ్వారావుపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న బలమైన మద్దతును మరింత పెంచేందుకు నాయకులు సమన్వయంతో పనిచేయాలని వర్గాలు పోషిస్తే సహించేది లేదని తాటి వెంకటేశ్వర్లు తెలిపారు, ఇంక ఆయన మాట్లాడుతూ...కార్యకర్తలే పార్టీకి నిజమైన బలమని పేర్కొన్నారు. పార్టీ జెండాను గ్రామ గ్రామాన ఎగురవేస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. పార్టీకి లోబడి క్రమశిక్షణతో పని చేయాలని కార్యకర్తలకు సూచించారు.

# సింగరేణిపై కేంద్రం ప్రశంసలు

సుస్థిర మైనింగ్‌లో సింగరేణి సంస్థ మరో మైలురాయిని అధిగమించింది. బెల్లంపల్లి ఏరియాలోని డోర్లీ -2 ఓపెన్‌కాస్ట్ గని మూసివేతలో కేంద్ర బొగ్గుశాఖ నిబంధనలను సంస్థ విజయవంతంగా అమలు చేసింది. ఈ గని మూసివేతలో పర్యావరణ ప్రమాణాలు అమలు చేసినందుకు గాను సంస్థను కేంద్రం ప్రశంసించింది. దీంతో గని ప్రారంభ సమయంలో డిపాజిట్ చేసిన సొమ్ము రూ.40 కోట్లను వడ్డీ సహా సింగరేణికి చెల్లించింది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట జూన్ 10 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో పరిశుభ్రమైన వాతావరణ కోసం పచ్చదనాన్ని పెంపొందించడానికై నర్సంపేట ఏసిపి,మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్,సిఐ తో కలిసి మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని,భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా,అవి వృక్షాలుగా మారే వరకు ప్రతి ఒక్కరూ దత్తత తీసుకుని నీరు పోస్తూ సంరక్షించాలని..పరిశుభ్రమైన వాతావరణం కోసం పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం తమ అందరిపై ఉందని అన్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న కాలుష్యం, ఉష్ణోగ్రతల నుంచి భూమిని కాపాడుకోవడానికి వృక్ష సంపద ఎంతో అవసరమని..భావితరాలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి పచ్చని పర్యావరణమేనని తెలిపారు.. - మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఇంటికి ఉచితంగా మొక్కలను పంపిణీ చేస్తున్నామని,ప్రజలు తమ ఇంటి ఆవరణలో స్థలం ఉన్నచోట తప్పకుండా మొక్కలు నాటాలని కోరారు. - పర్యావరణానికి ముప్పుగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని,పట్టణాన్ని స్వచ్ఛంగాఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ యంత్రాంగం పట్టణాన్ని సుందరంగా,పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేసిన రిహాబిటేషన్ కార్యక్రమంలో పాల్గొని . ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని అన్నారు. పేద ప్రజల కోసం ప్రభుత్వం ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు,రిహాబిటేషన్ సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి పిలుపునిచ్చారు. ఆసుపత్రి అభివృద్ధికి,రోగులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేంద్ గుప్తా,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,టౌన్ ఎస్సై గూడ అరుణ్ కుమార్,మున్సిపల్ కౌన్సిలర్స్ కాంపెల్లి వీణ విజేందర్ రెడ్డి,పొన్నాల మనిషా ప్రకాష్, దొంగల రజిత,మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్,మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ నియామకం

- గో టు విలేజ్ -40 డేస్ కార్యక్రమంలో భాగంగా బాధ్యతల అప్పగింత
- ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పిలుపు

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూన్ 10**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల పరిధిలోని ఆత్మకూర్ గ్రామానికి లో బుధవారం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ కమిటీ ని నియమించారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెవులమాద్ది రమేష్, నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "గో టు విలేజ్ -- 40 డేస్" కార్యక్రమంలో భాగంగా గ్రామ శాఖ కమిటీని నియమించినట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ బలోపేతానికి కృషి చేయాలని, మాదిగల హక్కులు, అభ్యున్నతి కోసం ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా త్వరలో జరగనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు మనలా బాబు మాదిగ, ప్రధాన కార్యదర్శి మనల నరేష్, మండల సోషల్ మీడియా ఇన్చార్జి గంగాధర మధుసూదన్, దీకొండ లక్ష్మణ్, తిరుపతి,మానాల అంజి,సంఘాల సభ్యులు తదితరులు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయివేటు, కార్పొరేట్ విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 100శాతం రాయితీతో ఉచిత విద్య అందించాలి

### వరంగల్ డీ ఈ ఓ కు టీ డబ్ల్యూజేఎఫ్ వినతి

**నర్సంపేట్, జూన్ 10 (ప్రజా తీర్పు ప్రతినిధి)**



జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 100శాతం రాయితీతో ఉచిత విద్యావకాశాలను కల్పించాలని టీ డబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో డీఈవో రంగయ్య నాయుడు కు వినతి పత్రం అందజేశారు. టీ డబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పొడేటీ అశోక్, జిల్లా కార్యదర్శి చిలువేరు శ్రీకాంత్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మచ్చిక వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా కోశాధికారి గాయపు రాజు రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఈర్ల సురేందర్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అనంతుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని నరేంద్ర మోదీ 4,399 రోజులు పూర్తి చేసుకొని రికార్డు సృష్టించిన సందర్భంగా అభినందనలు, ప్రత్యేక పూజలు

**నర్సంపేట జూన్ 10 (ప్రజాతీర్పు)**

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2026 జూన్ 10 నాటికి 4,399 రోజులు నిరంతరాయంగా పదవిలో కొనసాగి, భారతదేశ చరిత్రలో ఎన్నికైన ప్రధానుల్లో అత్యధిక కాలం పనిచేసిన ప్రధానమంత్రిగా రికార్డు సృష్టించిన శుభ సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా మాదన్నపేట కట్టపై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు జరిగి, నరేంద్ర మోదీ గారు ఎన్నో మైలురాళ్లు దాటాలని, సంపూర్ణ ఆయురారోగ్యాలతో దేశానికి మరింత సేవ చేయాలని స్వామివారిని ప్రార్థించారు. తన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసిన మోదీ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ మాట్లాడుతూలి - "2014 నుండి నేటి వరకు 12 ఏళ్ల పాలనలో మోదీ దేశాన్ని ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపారు. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్' నినాదంతో కోట్లాది పేద కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారు. +20 అధ్యక్షత, వాక్సిన్ మైత్రి , ఇంటర్నేషనల్ యోగ డే తో భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారు. 1.5 లక్షల కి.మీ జాతీయ రహదారులు, 160 విమానాశ్రయాలతో మౌలిక వసతులు కల్పించారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా మోదీ నాయకత్వం దేశానికి అవసరం. నర్సంపేట పట్టణ బీజేపీ తరఫున ప్రధాని కి హృదయపూర్వక అభినందనలు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్రబాబు, ముత్యల శ్రీనివాస్, చిలువేరు అన్వేష్, తప్పెట్ల సతీష్,తరుణ్ సాయి, రమేష్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారీగా తగ్గిన బంగారం ధర

### ఒక్కరోజే తులం రూ.4,300 డౌన్ రూ.10 వేలు దిగిన కిలో వెండి రేటు

బంగారం, వెండి ధరలు బుధవారం భారీగా పడిపోయాయి. దేశ రాజధాని నగరం ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) రేటు 10 గ్రాములు ఈ ఒక్కరోజే రూ.4,300 (దాదాపు 3 శాతం) దిగి రూ.1,56,000 (అన్ని పన్నులు సహా)కు పరిమితమైంది. ఇక కిలో వెండి విలువ రూ.10,000 (4 శాతం) తగ్గి రూ.2,45,700 (అన్ని పన్నులు కలిపి)గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు మళ్లీ పెరుగడం, కరెన్సీ మార్కెట్‌లో అమెరికన్ డాలర్లకు డిమాండ్ రావడంతోనే.. గోల్డ్, సిల్వర్ రేట్లలో ఈ ఆకస్మిక క్షీణతని మార్కెట్ నిపుణులు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో పశ్చిమాసియాలో సంక్షోభం నెలకొన్న విషయం తెలిసిందే. దీని ప్రభావం భారత్‌పై గట్టిగానే పడుతున్నది. దేశీయ ఇంధన అవసరాలు సుమారు 90 శాతం దిగుమతుల ద్వారానే జరుగుతుండగా.. ఇందులో మెజారిటీ గల్ఫ్ దేశాల నుంచే వస్తున్నాయి.

# అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్.
- 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్.

**నర్సంపేట జూన్ 10 (ప్రజా తీర్పు)**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా 10 వార్డు సభ పోచమ్మ ఆలయం దగ్గర ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్, 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ. - ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు వార్డు అభివృద్ధినీ, నేరుగా ప్రజల వద్దకు చేర్చేందుకు.. అదే విధంగా ప్రజా సమస్యలు నేరుగా అధికారులకు తెలుపుటకు సమస్యల పరిష్కారానికి ఈ వార్డు సభ ఉపయాగ పడుతుందని అన్నారు, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ప్రజలు అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు, వార్డుల్లో నెలకొన్న డ్రైనేజ్ మట్టి రోడ్ల, మంచినీటి సరఫరా,విద్యుత్ దీపాలు,పరిసరాల పరిశుభ్రత వంటి మౌలిక వసతుల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టీ సమస్యలను పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు తెలియజేశారు, వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా ప్రయత్నం చేస్తానని తెలియజేశారు వార్డు అభివృద్ధికి వార్డు ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే వార్డు అభివృద్ధి , పరిశుభ్రంగా ఉంటుంది అని అన్నారు, వార్డులో చెట్లను పెంచాలని,అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని అన్నారు, 10 వార్డుకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని అన్నారు.అనంతరం వార్డు ప్రజలతో పలు సమస్యలపై చర్చించి.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల పై ప్రజల నుండి వచ్చిన, పింఛన్లు , ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ప్రజలపాలన దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలియజేశారు ఈ లికార్యక్రమంలో 5 వార్డు కౌన్సిలర్ పొన్నాల మనీషా, 8 వార్డు కౌన్సిలర్ దొంగల రజిత, మున్సిపాలిటీ 10 వార్డు ఆఫీసర్ సిద్దార్థ , ౹ా సువర్ణ, వార్డు సభ్యులు అరెపెల్లి బాబు, లక్క రాజు, ఆవుల శ్రీకాంత్, మామిడాల సదాలక్ష్మి, ఉదయగిరి సరిత, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# ఫిఫా వరల్డ్ కప్ నేటి నుంచే.. 48 జట్లు.. 104 మ్యాచ్‌లతో చరిత్రలోనే అతిపెద్ద కప్!

ఫిఫా వరల్డ్ కప్ నేటి నుంచే.. 48 జట్లు.. 104 మ్యాచ్‌లతో చరిత్రలోనే అతిపెద్ద కప్! అభిమానలోకం ఊపిరి బిగబట్టి చూసే సాకర్ మహాసంగ్రామానికి కౌంట్‌డౌన్ ముగిసింది. నాలుగేండ్లకోసారి వచ్చి యావత్ క్రీడా ప్రపంచాన్ని మురిపించే ఫిఫా ప్రపంచకప్ గురువారం మొదలవుతోంది. ఈ మెగా టోర్నీకి తొలిసారి మూడు దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. అమెరికా, మెక్సికో, కెనడాలోని 16 నగరాల్లో, 39 రోజుల పాటు సాగే ఈ మెగా వార్ అభిమానులను కనువిందు చేయనుంది.



## అమెరికా, మెక్సికో, కెనడాలో 39 రోజుల పాటు సాకర్ జాతర

ఖండాలు వేరైనా.. భాషలు భిన్నమైనా క్రీడా జగత్తును ఏకం చేసే మంత్రం! దేశాల మధ్య దూరాలను దగ్గర చేస్తూ, కోట్లాది హృదయాలను ఒకే భావోద్వేగంతో ముడిపెట్టే మహోత్సవం!! ప్రపంచ క్రీడా రంగంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక మహా సంగ్రామం ఫిఫా వరల్డ్ కప్ మళ్లీ వచ్చేసింది!!!

**నాలుగేండ్లకోసారి సాకర్ ఆటలోని అసలైన కిక్‌ను అందించే ఈ మెగా టోర్నీ మరికొన్ని గంటల్లో మొదలవనుంది. అమెరికా, మెక్సికో, కెనడా సంయుక్త ఆతిథ్యంలో రికార్డు స్థాయిలో 48 జట్లు, 104 మ్యాచ్‌లు ఫుట్‌బాల్ అభిమానులను ఉర్రూతలూగించనున్నాయి.**

ఈ సంగ్రామం కేవలం ట్రోఫీ కోసం జరిగే పోరాటం కాదు.. దేశ గౌరవం కోసం సాగే సమరం. ఇది దశాబ్దాల కలలను నిజం చేసుకునే వేదిక. స్టార్లను దిగ్గజాలుగా మార్చి.. కొత్త హీరోలను ప్రపంచానికి పరిచయం చేసే రంగస్థలం. ఆశలు, నిరాశలు, అద్భుతాలు, సంచలనాలతో నిండిన ఫుట్‌బాల్ మహాకుంభమేళా.

**ఇక బంతి కదలబోతోంది. కోట్లాది హృదయాలు దాని వెంట పరుగెత్తబోతున్నాయి. ఈ మెగా సమరం ముగిసేదాకా క్రీడా ప్రపంచమంతా ఆ బంతి చుట్టూనే తిరగనుంది.**

మెక్సికో సిటీ : అభిమానలోకం ఊపిరి బిగబట్టి చూసే సాకర్ మహాసంగ్రామానికి కౌంట్‌డౌన్ ముగిసింది. నాలుగేండ్లకోసారి వచ్చి యావత్ క్రీడా ప్రపంచాన్ని మురిపించే ఫిఫా ప్రపంచకప్ గురువారం మొదలవుతోంది. ఈ మెగా టోర్నీకి తొలిసారి మూడు దేశాలు ఆతిథ్యం ఇస్తున్నాయి. అమెరికా, మెక్సికో, కెనడాలోని 16 నగరాల్లో, 39 రోజుల పాటు సాగే ఈ మెగా వార్ అభిమానులను కనువిందు చేయనుంది. భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి 12.30 గంటలకు ఆతిథ్య మెక్సికో, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరిగే తొలి పోరుతో ఈ సాకర్ జాతరకు తెరలేవనుంది. ప్రఖ్యాత మెక్సికో సిటీ స్టేడియం ఈ పోరుకు వేదిక కానుంది. ఈ మ్యాచ్‌కు ముందు 90 నిమిషాలపాటు అదిరిపోయే ప్రారంభ వేడుకలు నిర్వహిస్తారు. పాప్ స్టార్ షకీర తదితరులు తమ ప్రదర్శనలతో అలరిస్తారు. జూలై 19న న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియంలో జరిగే ఫైనల్‌తో టోర్నీ ముగుస్తుంది.

### సరికొత్త ఫార్మాట్.. రికార్డు మ్యాచ్‌లు

ఈ టోర్నీ గతంలో కంటే చాలా భిన్నంగా, భారీగా సాగనుంది. తొలిసారిగా జట్ల సంఖ్యను 32 నుంచి 48 జట్లకు పెంచారు. ఈ 48 జట్లను మొత్తం 12 గ్రూపులుగా (ఒక్కో గ్రూపులో నాలుగు జట్లు) విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్–2లో నిలిచిన జట్లతో పాటు, మూడో స్థానంలో నిలిచిన అత్యుత్తమ 8 జట్లు కొత్తగా ప్రవేశపెట్టిన రౌండ్ ఆఫ్ –32 నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. ఈ కొత్త ఫార్మాట్ వల్ల, టైటిల్ గెలవాలనుకునే జట్టు గతంలో కంటే ఒక మ్యాచ్ అదనంగా.. అంటే మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది. దీనివల్ల ఆటగాళ్ల ఫిట్‌నెస్, బెంచ్ బలం జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించనున్నాయి.

### దిగ్గజాల కల.. కుర్రాళ్ల కసి

ఈ విశ్వసమరంలో ఫుట్‌బాల్ అభిమానులను ఉర్రూతలూగించేందుకు మెగా స్టార్లు బరిలో నిలిచారు. వారిలో ముందున్న వ్యక్తి అర్జెంటీనా దిగ్గజం లియోనల్ మెస్సీ. 2022లో ఆ జట్టును విజేతగా నిలపడంతో పాటు ప్రపంచకప్ కలను సాకరం చేసుకున్న మెస్సీ మరో కప్‌ను ముద్దాడి తన అద్భుతమైన కెరీర్‌కు వీడ్కోలు పలకాలని పట్టుదలతో ఉన్నాడు. మెస్సీ మాదిరిగా పోర్చుగల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డోకు కూడా ఇదే చివరి ప్రపంచకప్ కావచ్చు. తన సుదీర్ఘ కెరీర్‌లో ఇంకా అందుకోని ఈ కప్ ట్రోఫీని ఈసారైనా సాధిస్తాడో లేదో చూడాలి. గత ఎడిషన్‌లో ఫైనల్ వరకు ఫ్రాన్స్‌ను ఒంటిచేత్తో నడిపించిన కిలియన్ ఎంబపే ఈసారి కూడా తన మెరుపు గోల్స్‌తో ప్రత్యర్థులకు చుక్కలు చూపేందుకు సిద్ధమయ్యాడు. ఫ్రాన్స్, ఇంగ్లండ్ జట్లు అమెరికా గడ్డపై యూరప్ జెండా ఎగరేయాలని చూస్తున్నాయి. ఇక బ్రెజిల్ స్టార్ నెమార్ సంప్రదాయ సాంబార్ ఆటతో మ్యాజిక్ చేసి తమ దేశానికి గత 24 ఏండ్లుగా దక్కని కప్పు కలను నిజం చేయాలని చూస్తున్నాడు. లామిన్ యామల్(స్పెయిన్), గిల్బర్టో మోరా (మెక్సికో) వంటి యువ ఆటగాళ్లు తమ ప్రతిభతో సంచలనాలు సృష్టించడానికి సిద్ధంగా ఉండగా, గత టోర్నీ డార్క్ హార్స్ మొరాకో స్ఫూర్తితో కొన్ని చిన్న జట్లు మేటి జట్లకు షాక్ ఇచ్చేందుకు వ్యూహాలు రచిస్తున్నాయి.

### ఆడితే రూ. 87 కోట్లు.. కప్పు గెలిస్తే రూ.430 కోట్లు

ఈ ఎడిషన్ ఫిఫా వరల్డ్‌కప్ ప్రైజ్‌మనీని భారీగా పెంచారు. మొత్తంగా 655 మిలియన్ యూఎస్ డాలర్లు (దాదాపు రూ. 5,600) కేటాయించారు. విజేతగా నిలిచిన జట్టు అత్యధికంగా 50 మిలియన్లు (సుమారు రూ. 430 కోట్లు)అందుకుంటుంది. మెగా టోర్నీలో ఆడే ప్రతి దేశానికీ కనీస గ్యారెంటీగా 10.5 మిలియన్ డాలర్లు (రూ. 87 కోట్లు) లభిస్తాయి.

### యునైట్8 స్పోర్ట్స్, జీ5 లో ప్రసారాలు

ఫిఫా వరల్డ్ కప్‌ను భారత్‌లో జీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఆ సంస్థ కొత్తగా ప్రారంభించిన యునైట్8 స్పోర్ట్స్ చానల్‌తో పాటు జీ5 యాప్‌లో మ్యాచ్‌లు లైవ్ స్ట్రీమ్ అవుతాయి. భారత కాలమానం ప్రకారం మ్యాచ్‌లు అర్ధరాత్రులు 12.30, 3.30 గంటలతో పాటు ఉదయం 6.30, 7.30 గంటలకు ప్రారంభం అవుతాయి. కొన్ని మ్యాచ్‌లు మాత్రమే రాత్రి 9.30, 10.30 గంటల నుంచి జరుగుతాయి. 3 ఈ మెగా టోర్నీకి మూడుసార్లు (1970, 1986, 2026) ఆతిథ్యమిచ్చిన తొలి దేశం మెక్సికో. 1994 తర్వాత అమెరికాకు ఇదే తొలి మెగా టోర్నీ కాగా, కెనడా తొలిసారి ఆతిథ్యం ఇస్తున్నది.



## అమ్మాయిలకు చుక్కెదురు.. ఇంగ్లండ్ చేతిలో భారత్ ఓటమి

కార్డిఫ్ : ప్రతిష్టాత్మక టీ20 ప్రపంచకప్ చివరి సన్నాహకంలో భారత మహిళల జట్టుకు చుక్కెదురైంది. బుధవారం జరిగిన ఆఖరి వామప్ పోరులో భారత్ 5 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చేతిలో ఓటమిపాలైంది. 172 పరుగుల లక్ష్యఛేదనలో భారత్ 19.5 ఓవర్లలో 166 పరుగులకే ఆలౌటైంది. రిచా ఘోష్(68) అర్ధసెంచరీ మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. లిన్సె స్మిత్ (3/42) మూడు వికెట్లతో రాణించింది. తొలుత అమీ జోన్స్(64), కెప్టెన్ నాట్ సివర్(57) అర్ధసెంచరీలతో ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 171/6 స్కోరు చేసింది. శ్రేయాంకా పాటిల్(2/29) రెండు వికెట్లతో ఆకట్టుకోగా, షెఫాలీ, రేణుకాసింగ్, శ్రీచరణి, రాధాయాదవ్ ఒక్కో వికెట్ తీశారు. మెగాటోర్నీలో ఈనెల 14న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.




## సింధు, తన్వీ గెలుపు

ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షటర్లు పీవీ సింధు, తన్వీ శర్మ శుభారంభం చేశారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో మూడో సీడ్ పీవీ సింధు 21–13, 21–11తో ఇనెస్ లూసియా కాస్టిలో(పెరూ)పై అలవోక విజయం సాధించగా.. యంగ్ షట్లర్ తన్వీ 21–12, 22–20తో ప్రపంచ నంబర్11 షట్లర చీయు పిన్ చియాన్(చైనీస్ తైపీ)కు షాకిచ్చింది.

## హైదరాబాద్‌లో ఏపీఎల్ రెండో సీజన్

ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) రెండో సీజన్‌కు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. అక్టోబర్ 8 నుంచి 18 వరకు నెక్లెస్ రోడ్డులోని పీపుల్స్ ప్లాజా వేదికగా 11 రోజుల పాటు ఈ లీగ్ జరగనుందని ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఏఐ) తెలిపింది. ఈ లీగ్‌లో మొత్తం 6 ఫ్రాంచైజీ జట్లు తలపడనున్నాయి. భారత్‌కు చెందిన స్టార్ ఆర్చర్లు దీపికా కుమారి, అతాను దాస్, ఓజాస్ దియోతాలే, జ్యోతి సురేఖ, అభిషేక్ వర్మలతో పాటు పలువురు ఒలింపిక్, ప్రపంచ చాంపియన్లు పోటీ పడతారు.



# గుబాళించిన మట్టిపరిమళం

**దర్శకదిగ్గజం భారతీరాజా అస్తమయం**

**గ్రామీణ కథాంశాలతో ప్రఖ్యాతి**

భారతీరాజాను తమిళ ప్రజలు 'ఇయక్కునార్ ఇమయం' అని పిలుస్తుంటారు. అంటే 'దర్శకుల్లో హిమాలయ శిఖరం'లాంటి వాడని అర్థం. భారతీరాజా సినీప్రస్థానాన్ని పరిశీలిస్తే ఆ మాటల్లో ఏమాత్రం అతిశయోక్తిలేదనిపిస్తుంది. తమిళ సినిమా వ్యాకరణాన్ని పునర్నిర్వచించి, ఎక్కడో సెట్స్‌మాటున రంగులకలల్లో విహరిస్తున్న సినిమాను భూమార్గం పట్టించి మట్టి కథలను పరిచయం చేసిన దర్శక వైతాళికుడాయన. గ్రామీణ ప్రాంతపు కథల్ని, అక్కడి మట్టి పరిమళాలను, జీవన సౌందర్యాన్ని వాస్తవికత ప్రధానంగా కవితాత్మక శైలిలో ఆవిష్కరిస్తూ ఆయన తీసిన సినిమాలు ఆల్‌టైమ్ క్లాసిక్స్‌గా నిలిచిపోయాయి. సమాజం తాలూకు భిన్న సామాజిక పార్శ్యాల్ని, మానవ సంబంధాల్లోని సున్నితత్వాన్ని, చీకటి కోణాల్ని మనోవిశ్లేషణాత్మక ధోరణిలో వెండితెర దృశ్యమానం చేసి విలక్షణ కథకుడిగా పేరు తెచ్చుకున్నారాయన. దక్షిణాది సినీ యవనికపై తనదైన ముద్రను వేసిన దర్శకదిగ్గజం భారతీరాజా (84) బుధవారం వేకువజామున చెన్నైలో కన్నుమూశారు. కొంతకాలంగా శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భారతీరాజా అంత్యక్రియల్ని ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తామని తమిళనాడు సీఎం విజయ్ ప్రకటించారు. భారతీరాజా అసలు పేరు చిన్నసామి పెరియమాయ తేవర్. 1941 జూలై 17న తమిళనాడు తేని జిల్లా అల్లినగరంలో జన్మించారు. సుప్రసిద్ధ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి మీద ఆరాధనా భావంతో సినీరంగంలోకి వచ్చిన తర్వాతే తన పేరును భారతీరాజాగా మార్చుకున్నారు. బాల్యం నుంచి కళలు, కవిత్వం పట్ల అనురక్తి కలిగిన భారతీరాజా తొలుత కన్నడ దర్శకుడు పుట్టణ్ణ కనగల్ వద్ద సహాయకుడిగా సినీ జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత పి.పుల్లయ్య, ఎస్.కృష్ణన్ నాయర్, ఏ.జగన్నాథన్ వద్ద అసోసియేట్‌గా, కో డెరెక్టర్‌గా పలు చిత్రాలకు పనిచేశారు. నాలుగు భాషలకు చెందిన దిగ్దర్శకులతో పనిచేయడం వల్ల వారి సృజనాత్మక శైలి, భావోద్వేగాలను తెరపై ఆవిష్కరించే విధానాలను సంపూర్ణంగా ఆకళింపు చేసుకున్నారు. 1977కు ముందు తమిళ సినిమాలో ఎక్కువగా మూసధోరణి కనిపించేది. మెజారిటీ సినిమాలు స్టూడియోల్లోనే షూటింగ్స్ జరుపుకునేవి. ఆ సంప్రదాయాన్ని బద్దలు కొడుతూ సినిమాలను పల్లెటూరి గడప ముందు నిలబెట్టారు భారతీరాజా. దర్శకుడిగా ఆయన తొలిచిత్రం '16 వయథినిలే' (తెలుగులో 'పదహారేళ్ల వయసు' పేరుతో రీమేక్ అయింది) సంచలనాన్ని సృష్టించింది. గ్రామీణ ప్రాంతంలోని లైవ్‌లోకేషన్లలో మొత్తం షూటింగ్ మొత్తం జరుపుకున్న తొలి సినిమాగా చరిత్ర సృష్టించింది. పల్లెజీవితాన్ని, అక్కడి వేషభాషలను యథాతథంగా ప్రేక్షకుల కళ్లముందుంచింది. ఎలాంటి మేకప్ హంగులు లేకుండా నటీనటుల్ని వారి సహజమైన వర్ణంలో చూపించే ట్రెండ్ కూడా ఈ సినిమాతోనే మొదలైంది. కమల్‌హాసన్, రజనీకాంత్, శ్రీదేవి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా నాడు ట్రెండ్‌సెట్టర్‌గా నిలిచింది.




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కించిన స్పోర్ట్స్ డ్రామా పెద్ది బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం తొలి వారంలోనే భారీ వసూళ్లతో ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది.గ్రామీణ క్రీడల నేపథ్యంలో రూపొందిన ఈ పీరియాడిక్ స్పోర్ట్స్ ఎంటర్‌టైనర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. కొన్ని వర్గాల నుంచి మిశ్రమ స్పందన వచ్చినప్పటికీ, ఆ ప్రభావం కలెక్షన్లపై మాత్రం కనిపించడం లేదు. సినిమా విడుదలైనప్పటి నుంచి అన్ని ప్రాంతాల్లోనూ మంచి ఆక్యుపెన్సీ నమోదు చేస్తూ ముందుకు సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.315 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన తెలుగు చిత్రాల్లో ఒకటిగా నిలిచే దిశగా సినిమా అడుగులు వేస్తోంది. ఇక సినిమా క్రేజ్‌కు నిదర్శనంగా బుక్‌మైషోలో నమోదవుతున్న టికెట్ సేల్స్ నిలుస్తున్నాయి. గత 24 గంటల్లోనే 1.27 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. సాధారణంగా వర్కింగ్ డే అయిన బుధవారం రోజున కూడా ఈ స్థాయి బుకింగ్స్ నమోదు కావడం విశేషంగా మారింది. ఇది ప్రేక్షకుల్లో సినిమాపై ఉన్న ఆసక్తిని స్పష్టంగా తెలియజేస్తోంది.



## 'ఇరుముడి' ఓ అందమైన జ్ఞాపకం

రవితేజ కథానాయకుడిగా రూపొందుతున్న తాజా కుటుంబ కథా చిత్రం 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మాతలు. ప్రియా భవానీ శంకర్ కథానాయిక. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకురానుంది. ప్రస్తుతం చిత్రీకరణ జరుగుతున్నది. ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్‌కు మంచి స్పందన లభించిందని చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్ నుంచి కొన్ని స్టిల్స్‌ను బుధవారం విడుదల చేశారు. వీటిపై స్పందిస్తూ చిత్ర కథానాయిక ప్రియా భవానీ శంకర్ సోషల్‌మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020